


SHIVA SURYA TELUGU DAILY
# శివసూర్య
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక




కర్నూలు సంపుటి : 03, సంచిక : 266 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ శుక్రవారం - 06 - జూన్ - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



జనసేన రాజ్యసభ అభ్యర్థిని

## ఖరారు చేసిన పవన్ కల్యాణ్?

- ఏపీలో నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు
- టీడీపీ 3 స్థానాలు, జనసేన ఒక స్థానంలో పోటీ
- చాలా కాలంగా లింగమనేని పేరును పరిశీలిస్తున్న పవన్

# 9న తిరుపతి, 12న అమరావతి, 15న విశాఖలో నిర్వహణ

### 24 థీమ్‌లతో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లన్న సీఎం



- ★కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విజయాలపై 3 బహిరంగ సభలు
- ★అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు
- ★సీఎం అధ్యక్షతన జరిగిన ఎన్డీయే నేతల సమావేశంలో నిర్ణయం

అమరావతి: భారత ప్రధానిగా నరేంద్ర మోదీ పన్నెండేళ్ల పాలన, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధించిన విజయాలు, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని 24 థీమ్‌లతో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. మిగతా 2 లో

## వైఎస్ షర్మిలకు నిరాశ.. దక్కని రాజ్యసభ టికెట్

- షర్మిల కర్ణాటక నుంచి రాజ్యసభకు పోటీ చేయబోతున్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం



- కర్ణాటక నుంచి మూడు స్థానాలను ప్రకటించిన పార్టీ అధిష్ఠానం



ప్రతి ఒక్కరూ అమ్మ పేరిట

## ఒక మొక్క నాటాలి

### 2.5 కోట్ల 'విత్తన బంతుల' భారీ ఉద్యమం!

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేళ పవన్ కళ్యాణ్ పిలుపు
- మూలపాడులోని బటర్ ఫ్లై పార్కులో తెల్ల పొనికి మొక్కను నాటిన పవన్
- తన తల్లి అంజనా దేవికి అంకితం ఇస్తూ మొక్క నాటిన వైనం
- 2.5 కోట్ల సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

అమరావతి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక వినూత్నమైన, మిగతా 2 లో

# భూసేకరణ తర్వాతే ప్రాజెక్టుల నిర్మాణం పనులు

### నార్లాపూర్ నుంచి కర్వెన వరకు అందిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

- ఆరు నెలల్లో 'పాలమూరు' నీరు
- భూసేకరణ, పునరావాసానికే తొలుత నిధుల కేటాయింపు
- యుద్ధప్రాతిపదికన భూసేకరణ పూర్తి చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదే..
- ప్రాజెక్టులకు నిధుల కొరత లేకుండా చూసుకుంటాం..
- మంత్రులు.. ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, అధికారులతో సమన్వయం చేసుకోవాలి..
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల పురోగతిపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష



హైదరాబాద్: పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 6 నెలల్లో కర్వెన రిజర్వాయర్ వరకు నీరందించాలని చెప్పారు. దీంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను సత్వరంగా పూర్తి చేసేందుకు మిగతా 2 లో



పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి..

## సాగు, తాగునీరు అందిస్తాం

- నార్లాపూర్ ప్యాకేజీ-2, ప్యాకేజీ-3 కాలువల నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలన
- ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పాలమూరు ప్రాంతానికి సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



## పోలవరం ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించాలి

### భద్రాచలం పట్టణానికి నిత్యం జలగండమే

హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం పట్టణానికి నిత్యం జలగండమేనని భారాస శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు. ముంపు గ్రామాలకే కాకుండా పరిశ్రమలకు సైతం బ్యాక్ వాటర్ ముప్పు పొంచి ఉందని తెలిపారు. భద్రాచలం వద్ద తక్షణమే కరకట్టల నిర్మాణం, అక్కడే పీపీఏ ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు గురువారం పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) సీఈఓకు ఆయన లేఖ రాశారు. 'పోలవరం ప్రాజెక్టు పూర్తయితే.. బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలంలో ఎప్పుడూ 13.15 నుంచి 17.72 మీటర్ల మేర నీరు నిలిచి ఉంటుంది. భవిష్యత్తులో ప్రాజెక్టు డిజైన్ ప్రకారం 36 నుంచి 50 లక్షల క్యూసెక్కుల వరద వస్తే.. తెలంగాణకు ఊహించని ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతుంది. దాదాపు 5వేల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఐటీసీ పేపర్ బోర్డు, హెవీ వాటర్ ప్లాంట్, దుమ్ముగూడెం జలవిద్యుత్ ప్రాజెక్టులకు ప్రమాదం పొంచి ఉంది. ముంపు వల్ల పదేపదే నష్టపోతున్న సుమారు 2,000 కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారంతోపాటు పూర్తిస్థాయి పునరావాసం కల్పించాలి' అని హరీశ్‌రావు తన లేఖలో కోరారు.

## కబ్జాల నివారణకు హైడ్రా ప్రత్యేక డ్రైవ్

- 198 ఎకరాల భూమి... విలువ రూ.30 వేల కోట్లు... కాపాడిన హైడ్రా!



- పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె
- రూ.30 వేల కోట్ల విలువైన ఈ భూమికి హైడ్రా రక్షణ

# ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి

### అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక

- ★భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
- ★'ఆంధ్రా ప్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు



అమరావతి: భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2 లో

## భారత ఏఐ ఆశలకు బిగ్ బూస్ట్.. ఆస్ట్రేలియన్ కంపెనీ రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు

- భారత్‌లో డేటా సెంటర్ల ఏర్పాటు చేయనున్న ఎయిర్‌ట్రంక్
- ప్రధాని మోదీతో సంస్థ సీఈఓ రాబిన్ ఖుదా భేటీ
- 5 గిగావాట్ల సామర్థ్యంతో సరికొత్త కేంద్రాలు
- హైదరాబాద్, చెన్నై నగరాల్లో ప్రాజెక్టుల విస్తరణ
- ఎయిర్‌ట్రంక్ నిర్ణయంపై ప్రధాని హర్షం

ఢిల్లీ: భారత్‌ను అంతర్జాతీయ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ హబ్‌గా మార్చే దిశగా చరిత్రాత్మక ముందడుగు పడింది. ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ డేటా సెంటర్ల సంస్థ 'ఎయిర్‌ట్రంక్' రాబోయే నాలుగేళ్లలో మిగతా 2 లో



పాలమూరు-రంగారెడ్డి పనులతో

## కేసీఆర్ ఇంట్లో కనకవర్షం

### బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలకు పైసా విలువ లేదు

- అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారు
- నాపై కోపంతో ఆ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారు
- బీఆర్ఎస్ హయాంలో కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు



కరివెన: బీఆర్ఎస్ హయాంలో కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులను సందర్శిస్తున్న సీఎం.. రెండోరోజు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం కరివెన రిజర్వాయర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా 2 లో

## స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తా.. మంత్రి రాజీనామాపై డీకే శివకుమార్

### కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో లుకలుకలు



కర్ణాటక: మంత్రి రామలింగారెడ్డి రాజీనామాతో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో రేగిన కలకలంపై ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. రామలింగారెడ్డి తమకు సీనియర్ నేత మాత్రమే కాదని, తనకు అత్యంత ఆప్తమిత్రుడని సీఎం పేర్కొన్నారు. శాఖల కేటాయింపుపై ఆయనకున్న అసంతృప్తి మిగతా 2 లో

## ప్రకృతిని ప్రేమిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.



అయిజ (శివసూర్య ) శుభకార్యానికి గుర్తుగా మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు విధిగా అలవర్చుకుందాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవశీ సందర్భంగా అయిజ పట్టణంలోని గద్వాల్ రోడ్డు నందు మున్సిపల్ చైర్మన్ శ్రీ సి.ఎం. సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు ,మహిళా సంఘా లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,మరియు స్థానిక ప్రజలతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. ఒక్కో వ్యక్తి ఒక్కో మొక్క నాటి దానిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం అందించగలం" అని పేర్కొన్నారు.ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యలకు చెట్ల పెంపకమే శాశ్వత పరిష్కారమని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, నీటిని సంరక్షించి, ప్రకృతిని ప్రేమిస్తూ పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.మొక్కను నాటడం సేవ.దానిని సంరక్షించడం సమాజానికి మన బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 0-6 ఏళ్ల పిల్లల్లో వృద్ధి లోపాలు గుర్తించేందుకు టెక్నాలజీ: అంగన్‌వాడీలకు మండల స్థాయి శిక్షణ



మంత్రాలయం,శివసూర్య, ప్రతినిధి, జూన్ 5:ప్రాజెక్టు పరిధిలో శుక్రవారం ఔణడజఔ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆధారిత జుజణ స్క్రీనింగ్‌పై ఒకరోజు శిక్షణ నిర్వహించారు. 0-6 ఏళ్ల పిల్లల్లో వయసుకు తగిన వృద్ధి లేని పిల్లలను గుర్తించి నవచైతన్య యాప్ ద్వారాఆధారిత జుజణ స్క్రీనింగ్ చేయాలని



అధికారులు సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ చిన్నారుల్లో అభివృద్ధి సంబంధిత సమస్యలు, వైకల్యాలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందించే విధానంపై అవగాహన కల్పించారు. 0-6 ఏళ్ల పిల్లల బర్త్ డెఫెక్ట్స్, వృద్ధిలో లోపాలు గుర్తించి "ఆరోగ్య కిరణం" విధానంలో నమోదు చేయాలని తెలిపారు.గ్రాస్ మోటార్, ఫైన్ మోటార్, భాష, బుద్ధి వికాసం, కాగ్నిటివ్, సామాజిక, భావోద్వేగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పిల్లల వయసుకు తగిన అభివృద్ధిని పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జణూా రాజేశ్వరి, వీజూా నాగభూషణం, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు వీర గోవిందమ్మ, సుమిత్రమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## : మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గి ఆరోగ్యం పెరుగుతుంది: ఎంపీడీవో నూర్జహాన్




మంత్రాలయం,శివసూర్య, ప్రతినిధి, జూన్ 5:మండలం మంచాల గ్రామ పంచాయతీలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో నూర్జహాన్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల వాతావరణ సమతుల్యత ఏర్పడి కాలుష్యం తగ్గుతుందని, భూగర్భ జలాలు పెరిగి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కైనా నాటి సంరక్షించాలని, పచ్చదనంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని పిలుపునిచ్చారు.బాయ్స్ హాస్టల్ ముందు రోడ్డులో, ఖాళీ స్థలంలో, రాబౌజ షెడ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్, ఎంపీటీసీ వెంకటేష్, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వరదరాజులు, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, క్లాప్ మిత్రాలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సౌలహళ్లి ఇళ్ల పట్టాల వివాదం: దళిత బాధితులకు న్యాయం చేయాలని జై భీమ్ డిమాండ్



మంత్రాలయం,శివసూర్య,ప్రతినిధి, జూన్ 5: మండలం సౌలహళ్లి గ్రామ సర్వేనెంబర్ 19/దీ1ూలో 2.89 ఎకరాల భూమిని 1995లో ప్రభుత్వం కొనుగోలు చేసి 50 మంది నిరుపేద దళితులకు ఇళ్ల పట్టాలు అందజేసింది. అయితే పాత భూ యజమాని హైకోర్టులో పిటిషన్ వేసి, కోర్టు ఉత్తర్వులు లేకున్నా, తహసీల్దార్ 145 సెక్షన్ అమలు చేసినా దౌర్జన్యంగా సాగు చేస్తున్నారని బాధితులు ఆరోపించారు.ఈ వివాదంపై జై భీమ్ వీూూా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ ఆధ్వర్యంలో బాధితులు శుక్రవారం మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 20 రోజుల క్రితం ఎమ్మార్వోకు అర్జీ ఇచ్చినా పరిష్కారం కాలేదన్నారు. హైకోర్టు వజఱవ్‌ఱశీఅ ఆర్డర్ రద్దు చేసి కారణాలు చూపాలని తహసీల్దార్‌ను ఆదేశించిందని, ఈనెల 3న కోర్టు ధిక్కరణకు పాల్పడి ట్రాక్టర్‌తో పొలంలోకి వచ్చిన నలుగురిపై చర్యలు తీసుకోవాలని జానయ్య మాదిగ డిమాండ్ చేశారు. వెంటనే భూమిని పునః పరిశీలించి దళిత బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ వీూూా నియోజకవర్గ నాయకులు మారెన్న, నాగేంద్ర, మండల కార్యదర్శి గర్జి ప్రకాష్, గ్రామ నాయకులు యేసయ్య, ఏసేపు, జోజప్ప, పౌలయ్య, జేమ్స్, ఇళ్ల పట్టాల బాధితులు పాల్గొన్నారు.

## చట్నీహళ్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో బోరు మరమ్మతు: టీడీపీ నేతల చొరవ



మంత్రాలయం,శివసూర్య, ప్రతినిధి,జూన్ 5: మండల పరిధిలోని చట్నీహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాడైపోయిన బోరును గ్రామ టీడీపీ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఆధ్వర్యంలో మరమ్మతు చేయించారు. పాఠశాలలు త్వరలో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంచాల కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ చాపల నాగేష్, టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన ఓంకార్ ప్రసాద్



హాలహర్వి,శివసూర్య,జూన్, 5:హాలహర్వి మండల నూతన తహసీల్దార్ గా ఓంకార్ ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు.ప్రజలు దళారులను సంప్రదించకుండా నేరుగా సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కర్నూల్ ఎన్ హెచ్ ఎస్ యూనిట్ ఫోర్ లో స్పెషల్ డిప్యూటీ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తుండగా ప్రమోషన్ కింద హాలహర్వి తహసీల్దార్ బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.గతంలో హాలహర్వి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన నారాయణ రెడ్డి నంద్యాలకు బదిలీ అయ్యారు. డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీనారాయణ, రీ సర్వే డిటి బ్రహ్మయ్య ,ఆర్ ఐ రాజశేఖర్ ,వీఆర్వోలు నూతన తాసిల్దార్ ను శాలవా పూలమాలలు వేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సర్వేయర్లు, తలారులు పాల్గొన్నారు.

# : ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం




అయిజ (శివసూర్య ) తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ఐజ మండలం లో మేడికొండ గ్రామంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కూలి కార్మికులతో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించి, తాసిల్దార్ కు మెమోరాండం సమర్పించరు.కార్యక్రమానికి సర్పంచ్ లైజమ్మ ప్రభాకర్ కూలి కార్మికులు పాల్గొన్నారు.తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నర్సిములు, వినోద ఇటిక్యాల మండల కోఆర్డినేటర్, పద్మ మల్దకల్ మండల కోఆర్డినేటర్ఈ విధంగా మాట్లాడారు. చెట్లను పెంచాలి చెట్లను నరకరాదు. మరియు రోడ్డు ప్రభుత్వ నాటిన మొక్కలను నరకడం లేదా కాల్చడం జరుగుతుంది.ఈ విధానాన్ని అరికట్టాలి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుకోవాలి మొక్కల వలన ఆహార ఫలాలు ఇస్తాయి. చక్కనైన గాలి ఆక్సిజన్ ఇవ్వడం ఎండ ఉష్ణోగ్రత తగ్గించడం ఈ విధంగా చెట్లు ఉండడం వలన మేఘావృతం చల్లబడి వర్షాలు కురడం వర్షాలు రావడం వలన రైతులు బాగుపడడం ఇలా జరుగుతుంది. భూతాపం పెరిగిపోయి ప్రపంచ ప్రమాదపు అంచుల్లోకి చేరింది



గ్లోబల్ వార్మింగ్ అంటే భూమిపై సగటు ఉష్ణోగ్రత పెరగడమే ఇది 1957 నుండి కొనసాగుతుంది. వాతావరణ మార్పులకు సమాజా మరియు మానవ నిర్మిత కారకులు కారణం అగ్నిపర్వతాలు విస్ఫోటనం కార్బన్ డయాక్సైడ్ మరియు బూడిదను విడుదల చేస్తుంది. ఇది వేడిని బంధించడానికి మరియు భూమి యొక్క ఉష్ణోగ్రత పెరుగుదలకు కారణం అవుతుంది. ప్లాస్టిక్ లాంటి ఘనవిదార్థాల నిలవు పారిశ్రామిక పొగలు అడవులు అంతరించిపోవడం వాతావరణంలో గ్రీన్ హౌస్ వాయువులైన కార్బన్డయాక్సైడ్ సల్ఫర్ డయాక్సైడ్ నటరోజన్ మిథున్ వాయువులు విడుదలై వాతావరణంలో వేడిని బంధిస్తాయి. భూమి యొక్క విపరీతల నుండి ఆ వేడిని బయటకు పోకుండా నిరోధిస్తాయి. ఈ భూమి యొక్క ఉష్ణోగ్రతను వేడికిలా చేస్తాయి. ఈ ప్రభావాలతో ఓజోన్ పొర కూడా చినించి భూమి యొక్క ఉపయుతలపై సు సూర్యకాంతి ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఉపాధి హామీ పనుల్లో పర్యావరణానికి ఉపయోగకరమైన పనులు మాత్రమే చేయించాలి. సౌర విద్యుత్తు పవన విద్యుత్తు ఉత్పత్తులను ప్రార్ధనత పెంచి,జీవన విధానాలతో బ్యాటరీ తో నడిపే వాహనాలను వెంటనే ప్రవేశపెట్టాలి. గ్యాస్ వెలికితీత ఆపాలి ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని నిషేధించి పర్యవేక్షించాలి.పట్టణాల్లో పంచాయతీల్లో చెత్తను డంపింగ్ యార్డ్ లో నిలువ చేయకుండా రీసైక్లింగ్ చెయ్యాలి. వ్యవసాయంలో రసాయన ఎరువులు పురుగుమందులు నిషేధించి,జీవన ఎరువులు మందులు ప్రోత్సహించాలి.సేంద్రీయ ఎరువులను వాడాలి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ఆహార సర్వభౌమత్వాన్ని కాపాడాలి.రిజర్వు ఫారెస్టను సంరక్షించాలి సామాజిక అడవులను ప్రోత్సహించాలి. పిల్లల హక్కులకు భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పాఠశాల పరిసరాలలో ఎలాంటి పరిశ్రామికులు ఉండకూడదు,అధికంగా మొక్కలు నాటాలి. పాఠశాలకు రెండు కిలోమీటర్ల పరిధిలో రసాయన ఎరువులు పురుగుమందులు చల్లడం గానీ పంబర్జొను ఏర్పాటు చేయాలి. పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలి.బడిలో పరిశుభ్రమైన గదులు త్రాగునీరు, తరచూ చేతులు శుభ్రం చేసుకొని దానికి ఏర్పాట్లు శుభ్రమైన మరుగుదొడ్లు ఉండాలి. తుఫాన్ లో ఆంటీ ప్రకృతి విపత్తుల సమయములో ముందుగా పిల్లలను సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రాంతంలో ఉంచాలి. అందరికీ సురక్షితమైన మంచినీరు అందేలా చూడాలన్నారు.

# అస్తమించని మేధా సూర్యుడు అంబేద్కర్

--- సిరాలదొడ్డి గ్రామంలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ గారిం

విగ్రహావిష్కరణ హక్కుల కోసం దళిత, గిరిజనులు సింహాలై గర్జించాలి:లి దళిత సంఘాలు పిలుపు





ఎమ్మిగనూరు, రూరల్, (సిరాలదొడ్డి)శివసూర్య :జూన్ 5:చదువునే ఆయుధంగా మలుచుకొని 16 డిగ్రీలు సాధించి, వేల పుస్తకాలను అధ్యయనం చేసి ప్రపంచ జ్ఞానానికి దిక్సూచిగా మారి నేటికి భారత ప్రజల హృదయాలలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారు అస్తమించని మేధా సూర్యుడుగా వెలుగొందుతున్నారని కెవిపియస్ జిల్లా అధ్యక్షులు సప్పోగు దేవ సహాయం, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి) రాష్ట్ర కార్యదర్శి డా.మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ లు పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండలం,సిరాల దొడ్డి గ్రామంలో దళితులు ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి నిలువెత్తు విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ దళితులు దళిత సంఘాల నేతలను గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి ఘన స్వాగతం పలికారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి దళిత,బహుజనుల ఐక్యతను చాటారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా గజమాలలతో పూలమాలంకరణ చేసి ఘన నివాళులు అర్పించారు.ఆనంతరం గ్రామ దళితులు ఏర్పాటు చేసిన సభలో పలువురు దళిత నేతలు ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చాక రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించి, భారతదేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రచించి ప్రతి పౌరుడికి స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వాలకు పునాదులు వేయడమే కాకుండా ప్రాథమిక హక్కుల ద్వారా జీవించే హక్కు కల్పించిన గొప్ప మానవతా వాది అంబేద్కర్ అని కొనియాడారు. మేకలుగా ఉన్నంత కాలం బలిస్తూనే... ఉంటారని డా.బి.ఆర్. అంబేద్కర్ గారి స్ఫూర్తితో హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం సింహాలై గర్జించాలని కోరారు.



నేడు పాలకులు సుప్రీంకోర్టు తీర్పు ద్వారా క్రైస్తవ మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని, ఎస్సీ హోదా రద్దు అని తీర్పును ఇప్పించడం వెనుక మతవాదుల, మనువాదుల కుట్ర దాగి ఉందని ఆవేదన చెందారు. దళితులు మతం మారినంత మాత్రాన సామాజిక వివక్ష పోలేదని, ఆకలి, అవమానాలు, అసమానతలతో, అంతరాలతో... నలిగిపోతున్నారని మండి పడ్డారు. దళితుల మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభలో ప్రముఖ కళాకారులు కత్తి రంగన్న, గోనెగండ్ల కరుణాకర్ ల ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్,ఆంధ్రప్రదేశ్ బేద,బుడగ జంగం సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్ళి మహదేవ్ మాదిగ, ఉపాధ్యాయులు కనకవీడు భాస్కర్, అంపయ్య, యం.ఏ.ఓ. బనవాసి వినోద్, కెవిపిఎస్ నాయకులు సప్పోగు తిమ్మన్న, సుమాల అంతోని, కలుగొట్ల రాజా రమేష్, సుమాల రాజు, కోటేకల్ చిన్నప్ప, సీనియర్ దళిత నాయకులు గుడికల్ స్వామిదాస్, అల్వాల నాగరాజు, ముగతి నరసన్న, సిరాల దొడ్డి గ్రామ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటి సభ్యులు లక్ష్మన్న, గోపాల్,మారెన్న రాముడు,రాజశేఖర్, యోహాను తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కర్నూల్ సిటీ వాలీబాల్ విజేతలు. బహుమతులు ప్రధానం చేసిన అడ్వకేట్ బోయ మోహన్ కృష్ణ






కర్నూల్ స్పోర్ట్స్,శివసూర్య, జూన్ 5:కేంద్రంలోని టౌన్ మోడల్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో గురువారం నిర్వహించిన కర్నూలు జిల్లా సిటీ లింక్ వాలీబాల్ పోటీలలో బాలుర మొదటి విజేతగా స్టేడియం జట్టు , ద్వితీయ స్థానంలో బి.క్యాంప్ బాలుర జట్టు, తృతీయ స్థానంలో టౌన్ మోడల్ బాలుర జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో విజేతగా స్టేడియం జట్టు, ద్వితీయ స్థానంలో టౌన్ మోడల్ హై స్కూల్ , తృతీయ స్థానంలో బికాం గర్ల్స్ హైస్కూల్ జట్టు నిలిచాయి. గెలుపొందిన జట్లకు బహుమతి ప్రధానం చేయడానికి ముఖ్య అతిథులుగా అడ్వకేట్ బోయ మోహన్ కృష్ణ , జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు , డాక్టర్ రజనీకాంత్ , లక్ష్మీనారాయణ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరై క్రీడాకారులకు బహుమతులు ,ప్రశంసాపత్రాలు అందజేశారు. అతిథులు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తరచూ పోటీలలో పాల్గొనడం వలన మానసిక ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. క్రీడల వలన విద్య , ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని , నిత్యం నచ్చిన క్రీడాంశంలో సాధన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చురి కార్యదర్శి నాగరతమయ్య , హ్యాండ్ బాల్ కార్యదర్శి రుద్రారెడ్డి , యోగ అధ్యక్షుడు అవినాష్ , సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం , డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ వాలీబాల్ శిక్షకులు రవి , రాజేష్ శిక్షణ శిబిరం శిక్షకుడు శివశంకర్ , బహుమతుల ప్రదాత వీర పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల మనుగడకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి - టిడిపి నాయకులు



నందవరం, శివసూర్య, జూన్ 5:భవిష్యత్ తరాల మనుగడకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిడిపి నాయకులు తెలిపారు.భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని టిడిపి నాయకులు,అధికారులు తెలిపారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నందవరం కేజీబీవీలో ఇన్చార్జి పద్మాలత,రంగమ్మ,విద్యా కమిటీ చైర్మన్ భీమన్న ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం ఏపీవో శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్,జిల్లా మాజీ వైస్ చైర్మన్ పుష్పవతి,టిడిపి మండల అధ్యక్షులు ఖాసీంవలి పాల్గొన్నారు. స్కూలు ఆవరణలో ఉపాధ్యాయులు,అధికారులు,నాయకులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు.చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయన్నారు.చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు క్యాన్సర్, షుగర్ వ్యాధుల బారినపడి మందులపై ఆధారపడుతున్నారని,కాలుష్యం పెరగకుండా చెట్లు నాటాలన్నారు.కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు.పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటి ప్లాస్టిక్‌ను దైనందిన జీవితం నుంచి దూరం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ టీం గురు రాజ్,స్కూలు ఉపాధ్యాయులు, సిబ్బంది,ఈసీ శ్రీనివాసులు, పిడిఓ శ్రీనివాసులు, టిడిపి నాయకులు భీమశేఖర్,టి ఏ శివ,ఫీల్డ్ అసిస్టెంట్ శివ, రాజు పాల్గొన్నారు.

RNI APTEL : 2023/88704

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత...... సిస్టర్ విద్యా







తాడేపల్లి, శివసూర్య, జూన్ 5:తాడేపల్లి మండలం డోలస్ నగర్ ఏరియాలోఉన్న డా. బి. ఆర్. అంబేద్కర్ బాలల పార్లమెంట్ గ్రూప్ పిల్లలతో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా ఆద్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు,ఈ సందర్భంగా సిస్టర్ విద్యా చెట్లు నాటడం వల్ల మనుషులకు కలిగే ప్రయోజనాల గురించి,మానవ మనుగడకు,భూమిపై జీవకోటికి పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరం అని కాలుష్యాన్ని నివారించడం, సహజ వనరులైన నీరు,గాలి, భూమిని సంరక్షించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, చెట్లను నాటడం,మరియు పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని పర్యావరణం అంటే మన చుట్టూ ఉన్న గాలి, నీరు, నేల, మరియు చెట్లతో కూడిన ప్రకృతి అని అర్థం అయితే మానవుడి స్వార్థం మరియు అభివృద్ధి పేరిట జరుగుతున్న వనరుల విధ్వంసం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది అని దీనిని కాపాడటానికి మనమందరం చేయి చేయి కలుపుదాం అని పిలుపునిచ్చారు తరువాత నీడనిచ్చే, పండ్ల నిచ్చే మొక్కలు నాటడం జరిగినది ఈ కార్యక్రమం లో సిబ్బంది అత్తోట పోతురాజు అంబేద్కర్ బాలల పార్లమెంట్ గ్రూప్ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గుంటి రంగనాథ స్వామికి సంకట చతుర్ధి సందర్భంగ ప్రత్యేక పూజలు



ఐజ, శివసూర్య జూన్ 5 : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ ఆరవ వార్డు తుపత్రాల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుంటిరంగనాథ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గుంటిరంగనాథ స్వామికి పట్టణ మరియు గ్రామప్రజలందరూ భక్తిశ్రద్ధలతో కేశవ నామాలతో రామానుజాచార్యఅష్టోత్తర శతనామావళి స్మరించుకొని భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి యొక్క గోవిందం భజగోవిందం హనుమాన్ చాలీసా విష్ణు సహస్ర నామావళి అష్టోత్తరాలు పల్లకి సేవతో ఊరేగింపుగా భక్తాదులందరూ భక్తి ప్రపత్తులతో కార్యక్రమాలు నిర్వహించి భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అనంతరం స్వామివారికి కాయ కర్పూరాలు తీర్థప్రసాదాలను సమర్పించుకొని మొక్కులను చెల్లించుకుని అనంతరం ఆలయ అర్చకులు ఆచార్య శ్రీ వైష్ణవం చక్రవర్తి చార్యులు భక్తాదులందరికీ ఆశీర్వచనాలు మంగళా శాసనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు రమేష్ కౌన్సిలర్ మహేశ్వరివెంకన్నగౌడ్ రఘు శంకర్ పాండు అమర్ చిన్నఆంజనేయులు వీరేష్ గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి సీతారామరెడ్డిని సత్కరించిన జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య, జూన్ 5: జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన పెద్దపల్లి సీతారామరెడ్డిని జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు, శ్రీ గురు ఓంకార పీఠం సభ్యులు ఆచార్య చక్రవర్తి చార్యులు శాలువాతో ఘనంగా సత్కరించి మంగళశాసనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, సీతారామరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్తనూర్ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని కోరుతూ ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందించారు. అనంతరం సీతారామరెడ్డికి శుభాశీస్సులు తెలియజేసి, సమాజ సేవా కార్యక్రమాలలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సత్కార కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ



గద్వాల, శివసూర్య, జూన్ 5: జోగులాంబ గద్వాల జిల్లాలో భక్తులు ప్రతినిత్యం హిందూ గృహాలలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన, హనుమాన్ చాలీసా పారాయణ నేడు పెద్దపల్లి గ్రామంలో పారాయణ కార్యక్రమాలను నిర్వహిస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారని జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధార్మిక కార్యక్రమాల ద్వారా భక్తి భావం పెంపొందడమే కాకుండా సమాజంలో ఐకమత్యం, సత్సంబంధాలు మరింత బలపడతాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామూహిక పారాయణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి సనాతన ధర్మ ప్రచారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని విష్ణు సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన, హనుమాన్ చాలీసా పారాయణాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## ఎస్.కాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యజమానులకు వేద ఆశీర్వచనం మంగళశాసనాలు



జోగులాంబ, శివసూర్య, జూన్ 5 : జోగులాంబ గద్వాల జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్. కాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, ఎస్. కాఫీ ఫ్రాంచైజెస్ హోటల్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని యజమానులకు వేద ఆశీర్వచనాలు, మంగళశాసనాలు అందజేశారు. శ్రీ గురు ఓంకార పీఠం జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు యజమానులను ఆశీర్వదిస్తూ వ్యాపారం అంచలంచలుగా అభివృద్ధి చెందాలని, ప్రజల ఆదరణతో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్. కాఫీ యజమానులు మల్లేష్ యాదవ్, వై.వి.వి. గౌడ్, రవికుమార్, విజయ్ కుమార్, సరళ రెడ్డి, పెద్దపల్లి సీతారాం రెడ్డితో కే.బి.ఎస్. మేనేజర్ రుద్రగౌడ్ మరియు వ్యాపారవేత్తలు, ప్రముఖులు స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## గురుజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి ఆచార్య చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య, జూన్ 5:రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ద్వితీయ సర్‌సంఘచాలక్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ (గురుజీ) వర్ధంతి సందర్భంగా జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆచార్య సంపర్క్ ప్రముఖ్ తుపత్రాల చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, గురుజీ భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణ మరియు జాతీయ చైతన్య వికాసం కోసం విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన చూపిన మార్గదర్శకత్వంలోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యక్రమాలు నేటికీ దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గురుజీ సేవలు, త్యాగాలు, సమాజ నిర్మాణానికి ఆయన అందించిన దిశానిర్దేశం భావితరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## హొళగుందలో నవ చేతన కార్యక్రమం మెడికల్, అంగన్వాడీ ఆధ్వర్యంలో..!



హొళగుంద శివసూర్య న్యూస్ జూన్ 5:స్థానిక మండలంలోచిన్నపిల్లల ఆన్ల్ లైన్ నమోదు వైద్య పరీక్షలకు సంబంధించి హొళగుందలో మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నవ చేతనను హొళగుంద లో శుక్రవారం వైద్యాధికారులు అంగన్వాడి అధికారులు నిర్వహించారు. 0-6 సంవత్సరాలలోపు చిన్నపిల్లలకు సంబంధించి ఏఐ ఆధారిత ఈ సి డి స్క్రీనింగ్ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు నిర్వహించిన అధికారులు ఆప్ ఇన్స్టాలేషన్ గురించి వివరించడంతోపాటు పిల్లల



నమోదు వారి యొక్క వివరాల నమోదుపై తెలియజేశారు. ఆటిజం, స్పెక్ట్రమ్ డిసార్డర్, ఎడి హెచ్డి యొక్క ముందస్తు లక్షణాలను తెలియజేస్తూ పిల్లల వారి యొక్క వివరాలను నవచేతన మొబైల్ యాప్ లో నమోదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మాధవి, అంగన్వాడి సూపర్వైజర్ శిభారాణి అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా అడిషనల్ కలెక్టర్ వై. అశోక్ రెడ్డి

.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నల్గొండ అడిషలన్ కలెక్టర్ (లోకల్ బడి ) వై అశోక్ రెడ్డి కి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఇండోర్ ప్లాంట్ అందజేసినారు . అర్జల బాయి దగ్గర జి.వి. ర్ స్కూల్ దగ్గర చెట్లు నాటడం జరిగింది. అనంతరం గ్రీన్ సోషల్ సర్వీస్ సొసైటీ చైర్మన్ ఏనుగుల శంకర్ రెడ్డి. జి వి ర్ స్కూల్ కరస్పాండెంట్ గోనె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పుల కారణంగా భవిష్యత్ తరాలకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను సంరక్షించడం వంటి చర్యల ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడటం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, సురక్షితమైన భూమిని అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇతర ఎన్ జి ఓ ప్రతినిధులు. గంగాధర్ వెంకటేశ్వర్లు. ఏనుగుల వెంకట్ రెడ్డి బొడ్డుపల్లి వెంకట చారి. కట్ట యాదగిరి. కత్తుల హరి. కృష్ణ .పురుషోత్తం. శ్రీనివాసరావు. శ్రీనివాసు. విజయ్. మౌనిక లావణ్య. శృతి. ప్రసన్న. ఉమా. వినతి. సుస్మిత. నరసింహ. ఎండి యూసుఫ్. ఎస్ కే సలీం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత జడ్జి దుర్గం గణేశ్

:పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులతో కలిసి జడ్జి గణేశ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి కి లభించిన విలువైన సంపద పర్యావరణం అని, దానిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని, సహజ వనరుల సంపదను భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఆవుల శివకృష్ణ, ఎజిపి దూడం ఆంజనేయులు, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, జోగుల రమేష్, పెగడ శ్యామ్ సుందర్, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్, మల్యాల కరుణాకర్, ఆకారపు రామకృష్ణ రెడ్డి, మాదూరి పృథ్వీ, గండి శ్రీనివాస్ , కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనే లక్ష్యంగా బయ్యారం పోలీసుల ప్రత్యేక తనిఖీలు....

......ఎస్.ఐ ప్రశాంత్

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కేంద్రంలో సమాచారం అందించేందుకు 8712656999 నంబర్‌కు సంప్రదించండిమహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు బయ్యారం పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రశాంత్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ మరియు డాగ్ హ్యాండ్లర్ శివరాజ్‌తో కలిసి బయ్యారం మండల పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాన్ షాపులు, బస్ స్టాప్‌లు, విద్యాసంస్థల పరిసర ప్రాంతాలు, ఖాళీ స్థలాలు, యువకులు గుమికూడే ప్రాంతాలు మరియు గంజాయి సేవించే అవకాశం ఉన్న ప్రదేశాలలో ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. గంజాయి వినియోగం, నిల్వ, విక్రయాలు మరియు అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ ప్రశాంత్ హెచ్చరించారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే 8712656999 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువతకు పోలీసులు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు మరియు కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని సూచించారు. క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాల బారిన పడకుండా జీవిత లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని యువతకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహితుల వర్గం, రోజువారీ అలవాట్లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల్లో ఏవైనా అనుమానాస్పద మార్పులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు ఇతర వ్యాపార సంస్థల యజమానులు పాఠశాల, కళాశాల విద్యార్థులకు మత్తు కలిగించే పదార్థాలు, పొగాకు ఉత్పత్తులు, నికోటిన్ సంబంధిత వస్తువులు లేదా ఇతర హానికర పదార్థాలను విక్రయించవద్దని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహబూబాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు కొనసాగిస్తోందని, ఈ కార్యక్రమంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

## సిద్దిపేట కమిషనరేట్‌లో 15 రోజులపాటు సిటీ పోలీస్ యాక్ట్ అమలు -- ధర్నాలు, ర్యాలీలు, డీజే సౌండ్లపై నిషేధం

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా ఉండేందుకు సిటీ పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో జూన్ 7 ఉదయం 6 గంటల నుంచి జూన్ 22 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కాలంలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే సంబంధిత ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే బంద్‌ల పేరుతో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార సంస్థలను బలవంతంగా మూసివేయించే ప్రయత్నాలు చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే కాలంలో కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్ వ్యవస్థల వినియోగంపై కూడా నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. శబ్ద కాలుష్యం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. మైక్ సెట్ల వినియోగం అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి పొందాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223తో పాటు సిటీ పోలీస్ యాక్ట్, పోలీస్ యాక్ట్-1861లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## ఆత్మస్థైర్యంతో తగిన సమయంలో నేర్చుకుంటే అన్ని రంగాల్లో ముందుకు రాణిస్తారు

ఆత్మస్థైర్యంతో తగిన సమయంలో ప్రతిది నేర్చుకుంటే అన్ని రంగాల్లో విద్యార్థులు రాణిస్తారని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి చెప్పారు. శుక్రవారం నాడు ఎంవియన్ విజ్ఞాన కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లు లక్ష్మి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో ముందుకు వెళ్లుతున్న కూడా నేటికి లింగవివక్షత కొనసాగుతుందన్నారు. ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతున్న అభ్యర్థులు సమయం వృధా చేయకుండా ఇష్టంగా చదవడం ద్వారా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు. ఏ చిన్న అవకాశం దొరికిన దానిని ఉపయోగించుకొని ఎంచుకున్న గమ్యానికి చేరుకోవాలని ఇచ్చారు. ప్రభుత్వాలు మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలని కోరారు. మహిళలు స్వశక్తితో ఆర్థికంగా నిలబడినపుడే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతారన్నారు. స్వయంశక్తితో ఆర్థికంగా ఎదిగినపుడే మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లుతారని తెలిపారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఎంవిఎన్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్ విద్యను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. దీంతోపాటు యువతి, మహిళలు టైలరింగ్ తోపాటు బ్యూటీషియన్, చిన్నచిన్న వ్యాపారాల్లో నైపుణ్యం పెంచుకుంటే ఆర్థికంగా తమ కుటుంబానికి సహాయపడుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధిలోకి రావాలని విద్యార్థి, నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వహణ కార్యదర్శి పి. నర్సిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలతోపాటు చట్టసభలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. సమాజంలో నేటికి మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలతోపాటు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు, ఆత్మ రక్షణకు కరాటేలో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. సుగర్, బిపి, మూర్చ, పక్షవాతం రోగులకు ప్రతినెల మూడో అధివారం మందులు ఇస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఈ గ్రంథాలయాన్ని కంప్యూటర్స్‌తో కూడిన డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. వీటితో ప్రతి సంవత్సరం ఎంఏ అర్థశాస్త్రం పీజీ ప్రవేశ పరీక్షకు డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య ఆధ్వర్యంలో ఆన్లైన్ కోచింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. వీటితోపాటు గ్రూపు2, బ్యాంక్ పిఓఎస్, డిఎస్సీ అభ్యర్థులకు అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతి యువకులకు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తమ ట్రస్టు పనిచేస్తుందన్నారు. వేసవి కాలంలో కంప్యూటర్, కరాటే, టైలరింగ్ నేర్పించినట్లు చెప్పారు. మాసంస్థ ఇచ్చే అన్ని రకాల శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్యాకల్టీ పి.శంకర్, ఐద్వా నాయకురాలు ఎం ప్రభావతి, సరోజ, అనురాధ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర ఇంచార్జ్ ప్రిన్సిపల్ ర్ లత మేడం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు,

# జూన్ 12న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు.

కరపత్రం ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 5 .తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 20వ మహాసభలు జూన్ 12న శుక్రవారం తిప్పర్తి మండలం అనిచెట్టి దుప్పలపల్లి కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య తెలిపారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల, ఉపాధి హామీ కూలీల హక్కుల రక్షణకై పోరాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 20వ మహాసభలు నిర్వహించడానికి తిప్పర్తి మండలం బాధ్యత తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ మహాసభలలో వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పడిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని పాత చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని కోరుతూ పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు సంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగిన ఆందోళనలు సమీక్షించి భవిష్యత్ మూడు సంవత్సరాల పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ కార్మిక వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై రైతులు వ్యవసాయ కార్మికులు కలిసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావలసిన ఆవశ్యకత మహాసభలో చర్చించడం జరుగుతుందని అన్నారు ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు పని ప్రదేశాలలో ప్రమాదాలు పనిముట్లు పంపిణీ కోసం పట్టణ ప్రాంతాలలో ఉపాధి వర్తింప చేయడం కోసం తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇస్తామని ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 12,000 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ మహాసభలకు రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎం నాగయ్య ఆర్ వెంకట్ రాములు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని జిల్లా వ్యాప్తంగా నిర్ణయించిన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, ఐద్వా, సిఐటియు జిల్లా కార్యదర్శులు పాలడుగు ప్రభావతి , ఎండి సలీం,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మన్నెం బిక్షం, గండమల్ల రాములు , జటావాత్ రవి నాయక్, మర్రి వెంకటయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు కట్ట అంజయ్య ,గోలి నరసింహ, పట్టణ ఉపాధ్యక్షులు గౌరీదేవి మధుసూదన్ , తెలకలపల్లి శ్రీను రుద్రాక్ష శేఖర్, పెద్ద యేషయ్య, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ మహిళ అంత్యక్రియలకు కుంభం ఆర్థిక సహాయం



నారాయణపేట జూన్ 5: అనాథగా జీవిస్తూ మృతి చెందిన ఓ వృద్ధ మహిళ అంత్యక్రియల కోసం శుక్రవారం డిసిసి మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ధన్వాడ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పార్వతమ్మ (60) నిన్న గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు దగ్గరి కుటుంబ సభ్యులు లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని స్థానికులు కుంభం శివకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు.మృతురాలికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించాలని సూచిస్తూ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట సివిఆర్ భవన్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి మృతురాలి దూరపు బంధువుకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు ఎండి. గౌస్, కోట్ల.రవీందర్ రెడ్డి,ఆర్టివో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్, పళ్ళ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం :అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం రుద్రంపూర్ వి.కే.సి.ఎం ప్రాంతంలో శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్‌తో పాటు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు



భద్రాద్రి జిల్లా, దుమ్ముగూడెం : :ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026 సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని పైడిగూడెం పంచాయతీలో రెండు రోజుల పర్యావరణ అవగాహన కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది అంతర్జాతీయ థీమ్ "ప్రకృతి నుంచి ప్రేరణ -- వాతావరణం కోసం, మన భవిష్యత్తు కోసం" నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో భాగంగా వాతావరణ మార్పుల కారణాలు, వాటి ప్రభావాలు, నివారణ చర్యలపై చిన్నారులకు అవగాహన కల్పించారు. "నా కలల హరిత గ్రామం -- హరిత పాఠశాల" అంశంపై పోస్టర్ ప్రదర్శనలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో ఉపయోగకర వస్తువుల తయారీ, పాఠశాల పరిసరాల పరిశుభ్రత పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజు చెట్ల నాటడం, సీడ్ బాల్ తయారీ కార్యక్రమాల ద్వారా జీవవైవిధ్య పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. చెట్ల నరికివేత, పరిశ్రమల కాలుష్యం, వాహనాల ఉద్గారాలు, ప్లాస్టిక్ వినియోగం పెరగడం వంటి అంశాలు వాతావరణ మార్పులకు ప్రధాన కారణాలని చిన్నారులు గుర్తించారు. విద్యుత్, నీరు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. స్థానిక సమాజాన్ని పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా సామూహిక బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, టి.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం, లీలా ఉదయశ్రీ, అంగనవాడీ సిబ్బంది, పాఠశాల నిర్వహణ సంఘాల సభ్యులు, చిన్నారులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి "నేను ప్రకృతిని జాగ్రత్తగా చూసుకుంటాను.. భవిష్యత్తు కోసం మన భూమిని కాపాడతాను" అనే ప్రతిజ్ఞ చేసి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును చాటారు.

# గద్వాల జట్టుపై నారాయణపేట విజయం



నారాయణపేట జూన్ 5:నారాయణపేట బాలాజీ ఐ టి ఐ కాలేజీ మైదానంలో ఎచ్ సి ఎ ఆధ్వర్యంలో శుక్రవారం అండర్ శుక్రవారం 16 ఏళ్ల క్రికెట్ మ్యాచ్ లో గద్వాల నారాయణపేట జట్లు తలపడగా ఈ మ్యాచ్ లో గద్వాల పై నారాయణపేట జట్టు విజయం సాధించిందని క్రికెట్ సమ్మర్ కోచింగ్ కార్యదర్శి రమణ తెలిపారు.ఎచ్ సి ఎ పరిశీలకుడు మన్నాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మ్యాచ్ లో గద్వాల జట్టు మొదటి బ్యాటింగ్ చేసి 114 పరుగుల కు ఆలోట్ అయింది.అనంతరం బ్యాటింగ్ చేసిన నారాయణపేట జట్టు 7 వికెట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.ఈ సందర్భంగా ఎచ్ సి ఎ.పరిశీలకుడు మన్నాన్ మాట్లాడుతూ గెలుపు ఓటమి సహజమని ఒదిన వారు గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా చిట్టెం. అభిజయ్ రెడ్డి జన్మదిన వేడుకలు.



నారాయణపేట జూన్ 5:టీపీసీసీ సభ్యులు చిట్టెం.అభిజయ్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నారాయణపేట పట్టణంలోని సీవీఆర్ భవన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, యువతకు అండగా నిలుస్తున్న అభిజయ్ రెడ్డి సేవలను కొనియాడారు. దివంగత నాయకులు చిట్టెం నర్సిరెడ్డి,చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.నారాయణపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి తో కలిసి సమన్వ యంతో పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేసేందుకు కృషి చేస్తున్నారనితెలిపారు.ముఖ్యంగా నిరుద్యోగ యువత కు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపుతూ వందలాది మంది యువకుల జీవితాల్లో వెలుగులు నింపు తున్నారని కొనియాడా రు.పార్టీ బలోపేతం,ప్రజా సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి కల్పన, సామాజిక సేవా కార్యక్ర మాల్లో అభిజయ్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయ మని నాయకులు పేర్కొన్నా రు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,సీనియర్ నాయకులు ఎండి. గౌస్,కోట్ల.రవీందర్ రెడ్డి,ఆర్టివో బోర్డు డైరెక్టర్ పోషల్ రాజేష్, పళ్ళ అనిల్,వెంకు గౌడ్,అఖిల్ రెడ్డి, సందీప్ రెడ్డి,సంగారెడ్డి,కార్తీక్ రెడ్డి, ఎరుకలి. వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమంలో భద్రాచలం ఐటీడీఏకు జాతీయ అవార్డు

అధికారులు, సిబ్బంది సమష్టి కృషితోనే విజయాలు సాధ్యం : పీవో బి. రాహుల్





భద్రాచలం : :గిరిజన సంక్షేమం, విద్యాభివృద్ధి, సంస్కృతి పరిరక్షణ రంగాల్లో వినూత్న కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా భద్రాచలం ఐటీడీఏ జాతీయ స్థాయిలో ఉత్తమ ఐటీడీఏగా గుర్తింపు పొందిందని ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరూ సమష్టిగా పనిచేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని గత రెండేళ్లలో సాధించిన విజయాలను వివరించారు. ప్రత్యేకంగా గిరిజన విద్యాభివృద్ధి కోసం 'ఉద్దీపకం' వర్క్‌బుక్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, గిరిజన సంస్కృతి పరిరక్షణకు మ్యూజియం ఏర్పాటు, భద్రగిరి మార్ట్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పించడం వంటి కార్యక్రమాలు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చాయని ఆయన తెలిపారు. భవిష్యత్తులో విద్య, వైద్యం, క్రీడలు, మౌలిక వసతుల అభివృద్ధిపై మరింత దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం అనంతరం అధికారులు, సిబ్బంది పీవో రాహుల్‌ను ఘనంగా సన్మానించి "వికాస రథసారథి" బిరుదుతో జ్ఞాపికను అందజేసి అభినందించారు.

## జాతీయ స్థాయి ఉత్తమ ప్రాజెక్టు అధికారి అవార్డు గ్రహీత ఐటీడీఏ పీవో బీ రాహుల్‌కు ఎమ్మెల్యే ఘన సన్మానం



భద్రాచలం ::గిరిజన సంక్షేమం, అభివృద్ధి మరియు సుపరిపాలనలో విశిష్ట సేవలందించి కేంద్ర ప్రభుత్వం నుంచి జాతీయ స్థాయిలో "ఉత్తమ ప్రాజెక్టు అధికారి" అవార్డును అందుకున్న భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మక అవార్డును అందుకుని తిరిగి వచ్చిన రాహుల్‌ను శుక్రవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి, విద్య, ఉపాధి, జీవనోపాధి మెరుగుదల కోసం ఐటీడీఏ పీవో రాహుల్ చేపట్టిన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. భద్రాచలం ఐటీడీఏకు జాతీయ స్థాయిలో ఈ అవార్డు రావడం ఏజెన్సీ ప్రాంత ప్రజలందరికీ గౌరవప్రదమైన విషయమని పేర్కొన్నారు. గిరిజన సంస్కృతి పరిరక్షణకు మ్యూజియం ఏర్పాటు, భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళలు, రైతులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించడం, గిరిజన గోత్రాల చరిత్రను భద్రపరచడం, క్రీడలకు ప్రోత్సాహం అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి కార్యక్రమాలు ఈ అవార్డుకు ప్రధాన కారణమయ్యాయని ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం పీవో రాహుల్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం తాము చేస్తున్న కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అవార్డు ప్రదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు ఉపసర్పంచ్ గుండె వెంకన్న, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఐటీడీఏ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకల్లో భారీ రక్తదాన శిబిరం



పాల్వంచ ::రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ దీనిని సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు రావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. పాల్వంచ 47వ డివిజన్ సీపీఐ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు (జీవీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాత పాల్వంచలో కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సహకారంతో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత రక్తదానం వైపు అడుగులు వేయడం అభినందనీయమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తదాతలు ఆశాదీపాలుగా నిలుస్తారని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజా హృదయాల్లో స్థానం సంపాదించుకునేలా గుర్రం వెంకటేశ్వర్లు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం వంటి ఉన్నతమైన కార్యక్రమం నిర్వహించడం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. వైద్యరంగంలో కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ అందిస్తున్న సేవలు కూడా ప్రశంసనీయమని అన్నారు. రక్తదాన శిబిరం అనంతరం డివిజన్‌లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సందేశాన్ని అందించారు. అనంతరం గుర్రం వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో మానవత్వాన్ని చాటే ప్రతి సేవా కార్యక్రమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ పాఠశాలలో ఫీజు రాయితి ఇవ్వాలి.

టీ యూ డబ్ల్యూ జే ( ఐజేయు )

ఆధ్వర్యంలో డి ఈ ఓ కు వినతి పత్రం అందజేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .జూన్ 5. నల్గొండ జిల్లాలో వివిధ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజుల్లో రాయితీ ఇవ్వాలని టి యు డబ్ల్యూ జె ( ఐ జె యూ ) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖఅధికారి సుశీందర్రావు రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేయుచున్న



జర్నలిస్టు పిల్లలు వివిధ ప్రవేట్ పాఠశాలలో చదువుతున్నారని అన్నారు. ప్రవేటు పాఠశాలలో వేలాది రూపాయలు ఫీజులు చెల్లించాల్సి ఉండటంతో ఆ ఫీజులను చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుచున్నారు. పాఠశాల మేనేజ్మెంటు వారు ఫీజులు చెల్లించాలని వత్తిడి చేయడంతో కొందరు విద్యార్థిని విద్యార్థులు ఫీజులు చెల్లించలేక మధ్యలోనే విద్యను నిలుపుదల చేయుచున్నారు.జర్నలిస్టు కుటుంబంలోని ఒకరికి పూర్తి రాయితిని, ఇంకొకరికి 50%, మరొకరి 30% రాయితీని ఇతర జిల్లాలో కల్పించడం జరుగుచున్నది.కావున మన నల్లగొండ జిల్లాలోని జర్నలిస్టు పిల్లలకు 75% ఫీజు రాయితీని కల్పించగలరని అదేవిధంగా వెంటనే తగిన ఉత్తర్వులు జారీ చేయగలరని కోరుచున్నాము. వినతి పత్రం అందజేసిన వాళ్ళు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాదరి యాదగిరి, ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్బోజు మదనాచారి, ఉపాధ్యక్షులు గంగాధర వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు వంగాల శ్రీనివాసరెడ్డి ,ఎండి సయ్యద్ , పిట్టల రామకృష్ణ ,పరమేష్ ,దశరథ ఉయ్యాల లింగయ్య డిఎస్ యాదవ్,దొటి శ్రీనివాస్, సోమచంద్రశేఖర్ , పి అశోక్ కుమార్ ,వుర రమేష్ , ఎస్ రాంప్రసాద్ , టి శంకర్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ఉక్కుపాదం.. వారం రోజులలో 7 కేసులను ఛేదించి

-7 మందినీ అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ డిసిపి టీ.సాయి మనోహర్



సైబరాబాద్, జూన్ 5 సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 2026 మే 27 నుండి జూన్ 02 వరకు నమోదైన సైబర్ నేరాలపై ప్రత్యేక చర్యలు చేపట్టి మొత్తం 7 కేసులను ఛేదించి, 7 మంది నిందితులను వివిధ రాష్ట్రాలలో అరెస్ట్ చేశారు. వీరిలో ముగ్గురిని ట్రేడింగ్ మోసాలు, ఇద్దరి డిజిటల్ అరెస్ట్ మోసాలు, మరో ఇద్దరి ఆపరేషన్ క్రాక్‌డౌన్ కేసులకు సంబంధించినవారు. అదే సమయంలో బాధితులకు న్యాయం కల్పించేందుకు 77 కేసులలో కోర్టు ద్వారా 304 రీఫండ్ ఆర్డర్లు పొందగా, రూ.90.25 లక్షల మేర నష్టపోయిన సొమ్ము తిరిగి చెల్లించే ప్రక్రియ చేపట్టారు. నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌తో రూ.1.24 కోట్ల మోసం, ఒకరు అరెస్ట్ వాట్సాప్‌లో "మార్కెట్ ఎక్స్ఛేంజ్" పేరుతో గ్రూప్ సృష్టించి స్టాక్ మార్కెట్, ఐపీఓ పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి ఓ వ్యక్తి నుంచి రూ.1.24 కోట్లకు పైగా కాజేసిన ముఠాను సైబర్ క్రైమ్ పోలీసులు ఛేదించారు. నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్ ద్వారా పెట్టుబడులు పెట్టించి, తప్పుడు లాభాలు చూపిస్తూ బాధితుడిని మోసం చేశారు. డబ్బు ఉపసంహరించుకునే సమయంలో కమిషన్ పేరుతో మరిన్ని చెల్లింపులు చేయించినప్పటికీ, బాధితుడికి ఎలాంటి నగదు జమ కాలేదు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన అభిషేక్ ఆనంద్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అధిక లాభాలు వస్తాయని చెప్పే వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ప్రకటనలను నమ్మవద్దు. పెట్టుబడులు పెట్టే ముందు ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌ల ప్రామాణికతను నిర్ధారించుకోవాలి. వ్యక్తిగత లేదా పలు బ్యాంకు ఖాతాలకు డబ్బు బదిలీ చేయవద్దు. సైబర్ మోసాలపై వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయండి లేదా ఌఎఎవతీఌతీఱఎవ.స్త్రశీఙ.ఱఅలో ఫిర్యాదు చేయండి అని పోలీసులు సూచిస్తున్నారు.

శివసూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం - 06 -జూన్ - 2026

# ఏఐపై అంబానీ ఫోకస్

## రిలయన్స్ ముసాయిదా మేనిఫెస్టో ఆవిష్కరణ

## ఉద్యోగుల ఉత్పాదకత పది రెట్లు పెంపు లక్ష్యం

## సమాజ శ్రేయస్సుపైనా ద ృష్టి

న్యూఢిల్లీ: ఆయిల్ నుంచి రిటైల్, టెలికం వరకు వివిధ రంగాల్లో విస్త ృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రాబోయే రోజుల్లో అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ దిగ్గజంగా రూపాంతరం చెందాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆరు లక్షలకు పైగా ఉన్న ఉద్యోగుల ఉత్పాదకతను పది రెట్లు పెంచుకోవాలని, దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజంపై పది రెట్లు సానుకూల ప్రభావం చూపేలా వ్యవహరించాలని నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనకు తోడ్పడేలా, కంపెనీ ఏఐ మేనిఫెస్టోను రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మంగళవారం ఆవిష్కరించారు. 'మానవ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన సాంకేతిక పురోగతి'గా క ృత్రిమ మేధను ఈ సందరరేగా అభివరి?ంచారు. దేశీయంగా డిజిటల్ పరివర్తనకు సారథ్యం వహించిన విధంగానే ఏఐ విప్లవానికి కూడా నేత ృత్వం వహించాలని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. భద్రత, విశ్వసనీయత, జవాబుదారీతనం హామీతో ప్రతి భారతీయునికి అతి తక్కువ వ్యయాలతో ఏఐని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. 'అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ కంపెనీగా మారే దిశగా రిలయన్స్ ముందుకు సాగుతోంది. రిలయన్స్ ఏఐ ముసాయిదా మేనిఫెస్టోను సిద్ధం చేసుకున్నాం. కార్యాచరణ ప్రణాళిక అమలుకు ఇది గైడ్‌గా పనిచేస్తుంది' అని అంబానీ పేర్కొన్నారు.

### ఐడియాలకు ఆహ్వానం..

టెలికం, రిటైల్, ఎనర్జీ, మెటీరియల్స్, లైఫ్ సైన్సెస్, ఆర్థిక సేవలు, మీడియా తదితర వ్యాపార విభాగాలతో పాటు దాత ృత్వ కార్యకలాపాలవ్యాప్తంగా ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఉపయోగపడే ఐడియాలు ఇవ్వాలని ఉద్యోగులను అంబానీ కోరారు. జనవరి 10 నుంచి 26 వరకు కొత్త ఆలోచనలను తెలియజేయాలని సూచించారు. ఏఐ హార్డ్‌వేర్, రోబోటిక్స్‌లాంటి వాటితో సమర్థత, సుస్థిరత, సాంకేతిక స్వావలంబనను సాధించేందుకు గణనీయంగా అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

### మేనిఫెస్టో ఇలా..

మేనిఫెస్టో మొదటి భాగంలో అంతర్గత పరివర్తన, ఏఐని టెక్నాలజీ ప్రాజెక్టుగా కాకుండా కొత్త పని విధానంగా పరిగణించే అంశాలను చేర్చారు. రెండో భాగంలో దేశీయంగా ఏఐ పరివర్తనకు తోడ్పడే విజన్‌ని పొందుపర్చారు. కొనుగోళ్ల నుంచి చెల్లింపుల వరకు, నియామకాల నుంచి రిటైర్మెంట్ల వరకు, ప్లాంటు నుంచి పోర్టు వరకు కీలకమైన విధుల్లో మానవ ప్రమేయాన్ని తగ్గించే విధంగా, నిర?యాల ప్రక్రియకు తోడ్పడేలా సంస్థవ్యాప్తంగా ఏఐతో పని విధానాల్లో మార్పులను తొలి భాగంలో ప్రస్తావించారు. డేటా, సమన్వయం, భద్రత, వివిధ వ్యాపారాలవ్యాప్తంగా పర్యవేక్షణ మొదలైన వాటన్నింటికీ ప్రమాణాలు నిర్దేశించేలా పన్నెండు అంచెల డిజిటల్ ఫంక్షనల్ కోర్ (డీఎఫ్‌సీ) ఉంటుంది. తమ వ్యాపారాలు, దాత ృత్వ కార్యకలాపాల ద్వారా ఏఐ ఆధారిత భారతదేశ పరివర్తనకి తోడ్పడాలనే రిలయన్స్ ఆకాంక్షలను ప్రతిఫలించేలా రెండో భాగం ఉంటుంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, సమ్మిళిత ఆర్థిక సర్వీసులు మొదలైన వాటిల్లో ఏఐ దన్నుతో కొత్త సొల్యూషన్స్, కొత్త మెటీరియల్స్‌ను కనుగొనేందుకు అపార అవకాశాలు ఉన్నాయని అంబానీ చెప్పారు




# సోషల్ మీడియా వినియోగం.. ఇండియన్ ఆర్మీ కొత్త రూల్స్!

భారత సైన్యం.. తమ సిబ్బందికి సోషల్ మీడియా వినియోగంపై ఉన్న నిబంధనలను పాక్షికంగా సవరించింది. గతంలో ఉన్న కఠినమైన నిషేధాలను సడలిస్తూ, ఎంపిక చేసిన కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో నిష్క్రియాత్మక భాగస్వామ్యాన్ని అనుమతిస్తూ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ కొత్త ఉత్తర్వులను జారీ చేసింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఇంటెలిజెన్స్ (డీజీఎంఐ) రూపొందించిన ఈ నూతన మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

### ఏమిటీ నిష్క్రియాత్మక భాగస్వామ్యం?

కొత్త విధానం ప్రకారం.. సైనిక సిబ్బంది ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌లను సమాచారం తెలుసుకోవడానికి లేదా కంటెంట్‌ను చూడటానికి మాత్రమే ఉపయోగించవచ్చు. అయితే.. ఈ ప్లాట్‌ఫామ్‌లలో ఎటువంటి యాక్టివ్ ఎంగేజ్‌మెంట్ ఉండకూడదు. అంటే..

పోస్ట్‌లు పెట్టడం, ఫొటోలు అప్‌లోడ్ చేయడం చేయకూడదు.

### ఇతరుల పోస్టులపై వ్యాఖ్యానించడం నిషేధం.

లైక్ చేయడం, షేర్ చేయడం లేదా పోస్టులకు రియాక్ట్ అవ్వడం వంటివి చేయకూడదు.

డైరెక్ట్ మెసేజ్‌లు పంపడంపై కూడా నిషేధం కొనసాగుతుంది.

### ఇన్‌స్టాగ్రామ్‌కు అధికారిక అనుమతి

ఈ అప్‌డేట్‌లో భాగంగా ఇన్‌స్టాగ్రామ్‌ను అధికారికంగా.. 'పరిమిత వినియోగ' సోషల్ మీడియా జాబితాలో చేర్చారు. కేవలం నిఘా, సమాచార సేకరణ ప్రయోజనాల కోసం మాత్రమే దీన్ని వాడాలని, వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకోవడానికి వీల్లేదని ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి.

### కమ్యూనికేషన్, ప్రొఫెషనల్ ప్లాట్‌ఫామ్‌లు

వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్కైప్ యాప్‌లను సాధారణ స్థాయి సమాచార మార్పిడికి ఉపయోగించవచ్చు. అయితే, గ్రహీత ఎవరో కచ్చితంగా తెలిసినప్పుడు మాత్రమే కమ్యూనికేట్ చేయాలి. దీనికి పూర్తి బాధ్యత సదరు సిబ్బందిదే. లింక్డ్‌ఇన్ వ ృత్తిపరమైన అవసరాల కోసం, అంటే రెజ్యూమ్‌లు అప్‌లోడ్ చేయడం లేదా ఉద్యోగ సమాచారం కోరడం వంటి పనులకు మాత్రమే దీన్ని అనుమతిస్తారు. యూట్యూబ్, కోరా వీటిని కేవలం జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మాత్రమే వాడాలి.




### కఠినమైన హెచ్చరికలు

సౌలభ్యాలను కల్పిస్తూనే సైన్యం కొన్ని అంశాలపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. క్రాక్డ్ సాఫ్ట్‌వేర్‌లు, ఉచిత మూవీ పోర్టల్స్, టొరెంట్, వెబ్ ప్రాక్సీలు, వీపీఎన్ సర్వీలకు వాడకూడదు. చాట్ రూమ్‌లు, ఫైల్ షేరింగ్ ప్లాట్‌ఫామ్‌ల జోలికి వెళ్లవద్దని సూచించింది. క్లౌడ్ ఆధారిత డేటా సేవల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

### 2020లో 89 యాప్‌లపై నిషేధం

జులై 2020లో చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు, సైబర్ భద్రతా ముప్పుల నేపథ్యంలో.. భారత సైన్యం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా 89 యాప్‌లను తక్షణమే తొలగించాలని తన సిబ్బందిని ఆదేశించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన 59 చైనా యాప్‌లు కూడా ఉన్నాయి. తాజా సవరణలు సైనిక భద్రతను కాపాడుతూనే మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సిబ్బందికి కొంత వెసులుబాటు కల్పించే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.

# ఆనె పరిగెతో ఇన్ని లాభాలా!



ఈ అడవి పండుకు ఇంగ్లీష్ పేరు: వైల్డ్ జుజుబె. తెలుగు పేర్లు: గొట్టె తీగ, పిండి పరిఘము, ఆనె పరిగె, తెల్ల పరిగె. అస్సామీస్: బిధావో భోగారి, బోన్ బాగరి, బోన్ బొగోరి, డిండవో బోగన్. ఒరియా: తినకోలి. కన్నడ: కట్టిలండల్, బేలహదు, బిళీముళ్ళిహను, కనిక, కొట్ట ముల్లుహణ్ణు.

గుజరాతీ: తోరన్. తమిళం: కట్టిలండల్, తోతరి, తోటన. మలయాళం: జాలి, కొట్టవుుళ్ళ, తొడలి, తుటరి, మలంతుటలీ. మరాఠీ: తురన్, తోరణ. హిందీ: చూర్ణ, సూరన్. సంస్కృతం: ఘంటా అని పిలుస్తారు. ప్రాంతాలను బట్టి ఉచ్ఛారణలో కొంత తేడా ఉంటుంది. ఇది జిట్ట రేగు కుటుంబానికి చెందినది. దీనికి కూడా ముండ్లు కురచగా జంటగా కానీ ఒంటరిగా కానీ ఉంటాయి. తెల్ల పరిగె దాదాపు 5--7 మీటర్లు ఎత్తు వరకు పెరుగుతుంది. మానుకు దగ్గరలో వేరే చెట్టు ఉంటే దాని సహాయంతో తీగలా కూడా పెరుగుతుంది. రేగు చెట్టులా ఇది కూడా ఆకులు రాల్చుతుంది. పండ్లు తెల్లగా ఉండి, అడుగు భాగాన కొద్ది నాటి కాషాయం రంగు ఉంటుంది. పండ్లు తెల్లగా ఉన్నందున దీనికి చెంచులు 'తెల్ల పరిగె' లేక ఆనె పరిగె అని పిలుస్తారు. థాయిలాండ్‌లో దీని ఉనికి ఎక్కువగా ఉంది. ఇండియా, చైనా, మయన్మార్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక, బాంగ్లాదేశ్ తదితర దేశాల్లోని ఉష్ణ మండల అడవుల్లో పెరుగుతుంటాయి. భారతదేశంలో మాత్రం ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్, అస్సాం, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్--నికోబార్ దీవుల్లో ఈ చెట్లు ఉన్నాయి. తెలంగాణలోని నల్లమల అడవులలో అక్కడక్కడా ఉన్నాయి. ముఖ్యంగా మల్లాపూర్, కుడిచింత బయలు మొదలగు ప్రాంతాలలో గమనించవచ్చు. అక్కడి చెంచుల అభిప్రాయం మేరకు ఈ చెట్లు చాలా వరకు కనుమరుగవుతున్నాయి. వీటిని అభివృద్ధి పరిచే అవసరం ఎంతైనా ఉంది.

### ఆనె పరిగె పండు ఉపయోగాలు

పండ్లు తెలుపు రంగులో ఆకర్షణీయంగా ఉంటాయి. పండులో గుజ్జు కొంత వరకు పిండిగా ఉండి రుచికరంగా ఉండటం వలన చెంచులు ఈ పండ్లను బాగా ఇష్ట పడుతారు. జీవాలు వీటి ఆకులను బాగా ఇష్టపడతాయి. పంటపొలం చుట్టూ తెల్లపరిగె కొమ్మలను కంచెగా వేసుకొని పశువులు ఇతర జంతువుల నుండి పంటను కాపాడుకోవచ్చు. రాలిన పండ్లను ఉడుతలు, కుందేళ్లు ఇతర జంతువులు ఇష్టంగా తింటాయని చెంచులు అన్నారు.

### తెల్ల పరిగెను

చెంచులు, ఇతరులు అనేక రోగాలను నయం చేయటానికి వాడుతారు. ముఖ్యంగా విరేచనాలు, అల్సర్లు, చర్మ వ్యాధులు, దగ్గు, రక్తపోటు మొదలైన వాటికి వాడతారు. ఈ పండులో ఉన్న ఔషధ, పోషక గుణాలు ఉన్నందు వల్ల పోషక లోపాలను కొంతవరకు అరికట్టవచ్చు. ఆ పండ్లలో కూడా ఇతర పంటల్లో మాదిరిగానే చక్కెర, కొవ్వు, పీచు మొదలైన పదార్థాలు ఉంటాయి. పోషకాల విశ్లేషణ ఈ పట్టికలో పొందుపరిచాం...

పండ్లు: మార్చ్ - ఏప్రిల్ నెలలోకాస్తాయి. 5-7 మీటర్ల ఎత్తు పెరుగుతుంది

# మొక్కజొన్న చొప్పతో జెట్ ఇంధనం!

మొక్కజొన్న కంకుల్ని కోసిన తర్వాత మిగిలే ఎండు చొప్పతో జెట్ విమానాలను నడిపే ఖరీదైన ఇంధనాన్ని రూపొందించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవటంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పశ్చమాసియా యుద్ధం ?ర్షారంభమైన తర్వాత విమానయాన ఇంధనం ధర రెట్టింపైంది. విమానయాన సంస్థలు పెట్రోలియంకు ప్రత్యామ్నాయాలను కనుగొని, తమ ఉద్గారాలను తగ్గించుకోవాలని చూస్తున్నాయి. మొక్కజొన్న పంట వ్యర్థాలను ఇంధనంగా మార్చడం దీనికి ఒక గొప్ప ఆరంభం కానుంది. ప్రతి పంట కోత కాలం తర్వాత అమెరికాలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మొక్కజొన్న పొలాలు ఎండిన చొప్ప, ఆకులతో నిండి?ోతాయి. మొక్కజొన్న కంకులను సేకరించిన తర్వాత మిగిలి?ోయే వ్యర్థాలు ఇవి. కొంతమంది రైతులు ఈ చొప్పను జంతువులకు మేతగా వేస్తారు లేదా పంటల మధ్యన ఆచ్ఛాదనగా లేదా సహజ కం?ోస్టు ఎరువుగా తయారు చేసి భూసారాన్ని పెంచటానికి ఉపయోగిస్తారు. కానీ, అమెరికా వంటి దేశాల్లో మొక్కజొన్న వ్యర్థాల్లో చాలా భాగం సరిగ్గా ఉపయోగపడకుండానే మిగిలిపోతోంది. వరల్డ్ రిసోర్స్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్ఐ) తాజా పరిశోధన ప్రకారం.. విమానయాన రంగంలో ఉద్గారాలను తగ్గించటం అత్యంత క్లిష్టతరమైన పని. అయితే, మొక్కజొన్న వ్యర్థాలను ఈ పని కోసం సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చని తేలింది. మొక్కజొన్న చొప్ప నుంచి జెట్ ఇంధనాన్ని తయారు చేయటం ద్వారా ఈ ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను వాతావరణ మార్పులకు దోహదపడకుండా తీర్చవచ్చు. ఇరాన్‌పై యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి మూసివేతతో ముడి చమురుతో తయారయ్యే సాంప్రదాయ జెట్ ఇంధనం ధర ప్రపంచవ్యాప్తంగా ఇటీవల రెట్టింపు అయ్యింది. కానీ, ప్రపంచ ఉద్గారాల్లో 2.4% కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోలియం జెట్ ఇంధనానికి ప్రత్యామ్నాయాలను అభివృద్ధి చేసే కృషి ఈ యుద్ధానికి ముందే మొదలైంది. విమాన ప్రయాణానికి డిమాండ్ పెరిగేకొద్దీ, 2050 నాటికి ఈ ఇంధన కాలుష్యం మూడు రెట్లు పెరుగుతుందని అంచనా.

### చొప్పతో 10% జెట్ ఇంధనం

మొక్కజొన్న చొప్ప వ్యర్థాలతో జెట్ ఇంధనం తయారీ ప్రక్రియ మనుషులకూ, పర్యావరణానికీ కూడా మేలు చేసే ఒక మెరుగైన ప్రత్యామ్నాయం అని డబ్ల్యూఆర్ఐ పరిశోధనలో తేలింది. నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి పొలాల్లోనే వదిలివేయాల్సిన భాగాన్ని మినహాయించిన తర్వాత, అమెరికాలో ప్రతి సంవత్సరం 9 కోట్ల టన్నుల మొక్కజొన్న చొప్ప అందుబాటులో ఉంటుందని అంచనా. ఇది 300 కోట్ల గ్యాలన్ల నిజమైన సుస్థిర ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి సరిపోతుంది. ఈ మొత్తం అమెరికా వైమానిక ఇంధన కాలుష్యాన్ని 75% తగ్గింపునకు దోహదపడుతుంది. అంతేకాకుండా, అమెరికా జెట్ ఇంధన అవసరతను 10 శాతం వరకూ తీరుస్తుంది. ప్రస్తుతం అమెరికాలో మొక్కజొన్న ఇథనాల్‌ను జెట్ ఇంధనంగా మార్చుతున్నారు. ఈ పనికి స్వస్తి చెప్పటం ద్వారా ఆహార ధాన్యాలను ఇంధనానికి వాడటం మానుకోవచ్చు. దీని వలన కలిగే ప్రయోజనం కేవలం వాతావరణానికి మాత్రమే పరిమితం కాదు. మొక్కజొన్న చొప్ప ఇంధనోత్పత్తి అనేక ఉద్యోగాలను, ఇతర ఆర్థిక ప్రయోజనాలను సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. డబ్ల్యూఆర్ఐ పరిశోధన ప్రకారం, సంవత్సరానికి 300 కోట్ల గ్యాలన్ల మొక్కజొన్న చొప్పతో వైమానిక ఇంధనం ఉత్పత్తిలో పెట్టుబడి పెట్టడం వల్ల 99 వేల నుంచి 2.14 లక్షల ఉద్యోగాలు సృష్టించవచ్చు. సంబంధిత ఆర్థిక కార్యకలా?ాలు వేలాది కోట్ల డాలర్ల పన్ను రాబడి అదనంగా చేకూరుతుందని అంచనా.

### ప్రాథమిక దశలో పరిశోధనలు

మొక్కజొన్న చొప్పను జెట్ ఇంధనంగా మార్చే సాంకేతికతలపై పరిశోధనలు ఇంకా ప్రాథమిక దశలో ఉన్నాయి. సాంప్రదాయ జెట్ ఇంధనాలతో ధరల పరంగా ఈ ప్రత్యామ్నాయ ఇంధనం ఇంతకుముందు వరకు ?ోటీపడలేక?ోవడం కూడా ఇందుకు ఓ కారణం. కానీ ఇరాన్‌పై యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ సంఘర్షణల కారణంగా సాంప్రదాయ ఇంధన ధరలు భారీగా పెరగడంతో ఈ అంతరం తగ్గుతోంది. దీనివల్ల కొత్త రకాల విమానయాన ఇంధనోత్పత్తి రంగం పెట్టుబడిదారులకు, విమానయాన సంస్థలకు మరింత ఆకర్షణీయంగా మారుతోంది. పరిశోధన, అభివృద్ధికి విధానపరమైన మద్దతు, విస్తరణ ప్రోత్సాహకాలు లేకుండా మొక్కజొన్న చొప్పతో ఇంధనం ఉత్పత్తి సాంకేతికతల అభివృద్ధి యజ్ఞం నెరవేరదు. డబ్ల్యూఆర్ఐ పరిశోధన ప్రకారం, అన్ని సమస్యలకు ఒకే పరిష్కారంగా పనిచేసే సాంకేతికత అంటూ ఏదీ లేదు. దానికి బదులుగా, ఏ సాంకేతికతలకు అత్యధిక సామర్థ్యం ఉందో అర్థం చేసుకోవడానికి, విభిన్న రకాల సాంకేతికతల పరిశోధన, అభివృద్ధికి విధానాల మద్దతు ఇవ్వాలి. మొక్కజొన్న చొప్ప అమెరికాలో అత్యంత సవృద్ధిగా లభించే వ్యవసాయ వ్యర్థం. చొప్ప ఆధారిత విమానయాన ఇంధనోత్పత్తి పరిశ్రమ మన ఇంధన భద్రతకు దోహదపడటంతో పాటు, విమానయాన ఉద్గారాలను తగ్గించి, మొక్కజొన్న ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చెయ్యగలదని నిపుణులు భావిస్తున్నారు.



# మణిపూర్ హింసలో ముగ్గురు కుకీలు మృతి



ఇంఫాల్ : మణిపూర్‌లో తాజాగా చెలరేగిన హింసలో ఓ మహిళతో సహా ముగ్గురు కుకీలు మృతి చెందారు. శుక్రవారం ఉదయం 4 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. మణిపూర్‌లోని కుకీ తెగ ఆధిపత్యం ఉండే కాంగ్‌పోక్పి జిల్లాలో లోయిబోల్ ఖుల్లెన్ అనే చిన్న గ్రామంలో గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరిపి ముగ్గురిని హత్య చేశారు. ఏడు ఇళ్లకు నిప్పు పెట్టారు. ఈ ఘటనపై కుకీ సంస్థ అయిన కుకీ ఇన్పి మణిపూర్ (కెఐఎం) స్పందించింది. నాగా గ్రూప్‌నే ఈ ఘాతుకానికి పాల్పడిందని కెఐఎం ఆరోపించింది. నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగలిమ్ (ఎన్ఎస్‌సిఎన్) గ్రూపు సభ్యులపైనా, ఎన్ఎస్‌పిఎన్ అనుబంధ గ్రూప్ జెలియాంగ్ రాంగ్ యునైటెడ్ ఫ్రంట్‌పైనా ఆరోపణలు చేసింది. అయితే ఇప్పటివరకు ఈ ఘటనకు తామే బాధ్యులమని నాగా గ్రూప్ స్పందించలేదు. కాగా, 'ఈ హేయమైన హింసాకాండలో లెట్ఖోంగమ్ హావోకిప్, అతని భార్య టిన్మరీ హావోకిప్, జాంగ్మిన్లాల్ హావోకిప్ అనే ముగ్గురు అమాయక పౌరులు విషాదకరంగా హత్యకు గురయ్యారు. అదే సమయంలో ఏడు ఇళ్లు బూడిదయ్యాయి. పౌరుల ఆస్తులకు గణనీయమైన నష్టం వాటిల్లింది' అని కెఐఎం ఈ దాడిని ఖండిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. అమాయక వ్యక్తులను చంపడం, ఇళ్లను, జీవనోపాధులను ధ్వంసం చేయడం మానవ గౌరవానికి, ప్రాథమిక మానవ హక్కులను ఉల్లంఘించడమే. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించము అని ఆ సంస్థ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి, దోషులను పట్టుకుని శిక్షించాలని, న్యాయం త్వరగా జరగాలని కేంద్రం, భద్రతా సంస్థలు దర్యాప్తు చేయాలి అని కెఐఎం విజ్ఞప్తి చేసింది. అలాగే గ్రామాలను కాపాడటానికి, అమాయక పౌరులపై మరిన్ని దాడులు జరగకుండా నిరోధించడానికి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కెఐఎం ప్రకటనలో కోరింది. మే 13న ముగ్గురు చర్చి లీడర్లు హత్యకు గురయ్యారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఆరుగురు అదృశ్యమయ్యారు. వారు నాగ కమ్యూనిటీకి చెందిన కుటుంబాలకు కలిసేందుకు ఉఖ్రుల్ నుండి కాంగ్‌పోక్పి జిల్లాలోని ఒక గ్రామానికి పాదయాత్ర ప్రారంభించిన 24 గంటలలోపే శుక్రవారం ఈ ఘటన జరిగింది. అయితే శుక్రవారం జరిగిన ఈ దాడి వెనుక ఎవరున్నారనే విషయాన్ని కనుగొంటాము. ఆ ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని ఇంఫాల్‌లోని అధికారులు తెలిపారు. అయితే వీరు చేపట్టిన యాత్ర కుకీలు అధికంగా ఉండే ప్రాంతాల గుండా సాగుతుంది. అందుకే ఉద్రికత్తలు ఎక్కువవుతాయనే ఉద్దేశంతో రెండు కుకీ సంస్థలు ఈ యాత్రను వ్యతిరేకించాయి.

# ఖర్గే నామినేషన్



బెంగళూరు : రాజ్యసభ ఎన్నికలు జూన్ 18వ తేదీన జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈయన కర్ణాటక నుంచి రాజ్యసభ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఖర్గే బెంగళూరులోని విధానసౌధలో తన నామినేషన్‌ను దాఖలు చేశారు. లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి డికె శివకుమార్, లోక్‌సభ ఎంపి కెసి వేణుగోపాల్, కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బికె హరిప్రసాద్ సమక్షంలో ఖర్గే తన నామినేషన్ పత్రాలను అసెంబ్లీ కార్యదర్శి ఎం.కె. విశాలాక్షికి సమర్పించారు. కాగా, రాజ్యసభ ఎన్నికలకు ఖర్గేతోపాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు పవన్ ఖేరా, మన్సూర్ అలీఖాన్ లు కూడా పోటీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఖర్గేతోపాటు పవన్, మన్సూర్‌లు కూడా శుక్రవారం కర్ణాటక విధాన సౌధ అసెంబ్లీ కార్యదర్శి విశాలాక్షికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యేలు, మా నాయకులు అందరూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలు 18వ తేదీన జరగనున్నాయి. అందరూ ఐక్యంగా ఉండి కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపిస్తారనే నమ్మకం నాకుంది' అని ఆయన అన్నారు. కాగా, దేశవ్యాప్తంగా పది రాష్ట్రాలలో మొత్తం 24 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, గుజరాత్‌లలో నాలుగేసి స్థానాలు, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో మూడేసి స్థానాలు, జార్ఖండ్‌లో రెండు స్థానాలు, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, మేఘాలయలలో ఒక్కొక్క స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# భారత్ గొప్ప ప్రజాస్వామ్య దేశం : పుతిన్ ప్రశంసలు



మాస్కో: భారత్ గొప్ప ప్రజాస్వామ్య దేశమని, ఆదేశంతో తమ సంబంధాలను మరింత విస్తరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. రష్యాతో సహకారాన్ని తగ్గించుకోవాలని భారత్‌పై అమెరికా మరియు ఇతర పశ్చిమ దేశాలు చేస్తున్న ప్రయత్నాలు నిష్ఫలమైనవని, అవి అంతర్జాతీయ సంబంధాలకు నష్టం కలిగిస్తాయని ఆయన పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మీడియాతో మాట్లాడిన ఆయన.. భారతదేశ ఆర్థిక వృద్ధిని, ఆ దేశ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని ప్రశంసించారు. భారత్‌తో ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి రష్యా నిశ్చయించుకుందని, రాబోయే సంవత్సరాల్లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రష్యాతో సంబంధాలను పరిమితం చేయాలంటూ భారత్‌పై పశ్చిమ దేశాలు ఒత్తిడి తెస్తున్నప్పటికీ, దానివల్ల తమపై ఎటువంటి ప్రతికూల ప్రభావం పడలేదని పుతిన్ సూచించారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన, బలమైన నాయకత్వం ఉన్న భారతదేశంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు నిష్ఫలమని అన్నారు. ఈ ఒత్తిళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయనేది ముఖ్యం కాదని, ప్రస్తుత పరిస్థితుల వల్ల ఇరు దేశాల బంధానికి ఎటువంటి ఢోకా లేదని, భవిష్యత్తులోనూ ఇరుదేశాల మధ్య స్నేహం ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రష్యా నుండి ముడి చమురు కొనుగోళ్లను తగ్గించుకోవాలని అమెరికా ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో పుతిన్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికాతో భారతదేశానికి ఉన్న అనుబంధం వల్ల రష్యాతో ఉండే చిరకాల సంబంధాలకు ఎటువంటి ఆటంకం కలగదని, భారత్‌ను తాము ఒక "విశ్వసనీయ భాగస్వామి"గా పరిగణిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. భారతదేశం ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశమని, ఆ దేశానికి ఇతర దేశాలతో ఉండే దౌత్య సంబంధాల వల్ల రష్యాకు ఎటువంటి ఇబ్బంది లేదని అన్నారు. మరోవైపు ఉక్రెయిన్ సంక్షోభంపై స్పందిస్తూ.. సమస్యను పరిష్కరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అయితే ఉక్రెయిన్ ను ఒప్పించడమే ఇప్పుడు చేయాల్సిన పని అని పుతిన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో శాంతి చర్చలలో యూరోపియన్ యూనియన్ దేశాలు మధ్యవర్తులుగా వ్యవహరించగలవన్న మీడియా వ్యాఖ్యలను తోసిపుచ్చారు. ఆయుధాలు సరఫరా చేయడం ఆపి, ఉక్రెయిన్ ను రాజీకి ఒప్పించడం ద్వారానే ఇయు ఈ వివాద పరిష్కారానికి సహాయపడగలదని సూచించారు. రష్యాకు వ్యూహాత్మక ఓటమిని కలిగించాలని పదేపదే కోరుకునే పశ్చిమ దేశాలను తాము ఎలా నమ్మగలమని ఆయన ప్రశ్నించారు. అలాగే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అధ్యక్ష పదవీకాలం ముగిసిపోయిందని పేర్కొంటూ.. అధ్యక్షుడిగా ఆయన చట్టబద్ధతను ప్రశ్నించారు. ఉక్రెయిన్ సంక్షోభం -ప్రాంతీయ' సమస్య మాత్రమేనని, కానీ ఇరాన్ సమస్య ప్రపంచ సమస్య అని పేర్కొన్నారు. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి దోహదపడే ఏ నిర్ణయానికైనా మద్దతు ఇవ్వడానికి రష్యా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

# విండోపవర్

**మీ ఇంట్లో కిటికీల సంఖ్యను రెట్టింపు చేసుకోండి**
**వీలైతే మీ భవనాలను అద్దాలతో కప్పేసుకోండి**
**ఎందుకంటే.. ఇంకొన్ని ఏళ్లలో ఈ కిటికీలు, అద్దాలే విద్యుదుత్పత్తి కేంద్రాలు కానున్నాయి మరి!**
**సూర్యుడి వెలుతురును అడ్డుకోకుండానే విద్యుత్తును అందించడం వీటి ప్రత్యేకత. అదెలాగంటే...**



సింగపూర్‌లోని నాన్‌యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (ఎన్‌టీయూ) సరికొత్త సోలార్ సెల్స్‌ను ఆవిష్కరించింది. అత్యంత పలుచగా ఉండటమే కాకుండా పెరోవిస్కైట్ అనే పదార్థంతో తయారైన ఈ సోలార్ సెల్స్‌ను నేరుగా కిటికీలు, అద్దాలపై ఏర్పాటు చేసకోవచ్చు. వెలుతురును కూడా ప్రసారం చేయగల ఈ అర్థ పారదర్శక సోలార్ సెల్స్ రికార్డు స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తి చేయగలవు. ప్రస్తుతం సోలార్ సెల్స్ సిలికాన్‌తో తయారవుతున్న విషయం మనకు తెలిసిందే. అయితే సిలికాన్ ఖరీదు చాలా ఎక్కువ. సామర్థ్యం విషయంలోనూ పరిమితులున్నాయి. బిగించుకోవడం, వాడుకోవడంలోనూ ఇబ్బందులున్నాయి. ఈ నేపథ్యంలో చౌక, మరింత సమర్థమైన సోలార్‌సెల్స్ తయారీకి చాలాకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే సుమారు రెండు దశాబ్దాల క్రితం పెరోవినై?కట్‌ను ప్రత్యామ్నాయంగా గుర్తించారు. కాకపోతే అప్పట్లో వీటి సామర్థ్యం చాలా తక్కువగా అంటే కాంతి రూపంలో పడే శక్తిలో కేవలం రెండు శాతాన్ని మాత్రమే విద్యుత్తుగా మార్చగలిగేది. తరువాతి కాలంలో జరిగిన పరిశోధనల పుణ్యమా అని ఇప్పుడు ఈ సామర్థ్యం 20 శాతానికి చేరుకోవడం గమనార్హం.

## వెలుతురు, విద్యుత్తుల బ్యాలెన్స్...

ఎన్‌టీయూ శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన సరికొత్త పెరోవిస్కైట్ సోలార్ సెల్స్ ఎంత మందం ఉంటాయో తెలుసా? కేవలం పది నానోమీటర్లు. అంటే మనిషి వెంట్రుక కంటే పది వేల రెట్లు తక్కువ మందం అన్నమాట. పైగా ఈ సెల్స్‌పై పడే కాంతిలో 41 శాతం నేరుగా ప్రసారమయ్యేంత పారదర్శకంగా ఉంటాయి. అయితే ఇలా పారదర్శకంగా ఉంచేందుకు దీని విద్యుదుత్పత్తి సామర్థ్యం విషయంలో కొంత రాజీ పడాల్సి వచ్చింది. ప్రస్తుతం ఈ సోలార్ సెల్స్ 7.6 శాతం సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. కాకపోతే చౌక కాబట్టి భవనాలను వీటితో కప్పేసి సిలికాల్ సోలార్ సెల్స్ కంటే ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తి చేసుకోవచ్చునని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దీన్ని అర్థం చేసుకోవాలంటే చిన్న ఉదాహరణ చూద్దాం.. న్యూయార్క్‌లో వన్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ అనే ఓ భారీ భవనముంది. ఈ ఒక్క భవనాన్ని ఎన్‌టీయూ శాస్త్రవేత్తలు తయారు చేసిన పెరోవినై?కట్ సోలార్ సెల్స్‌తో కప్పేస్తే వందల మెగా వాట్/గంటల విద్యుత్తు ఉత్పత్తి చేయవచ్చునని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇంత విద్యుత్తుతో అమెరికాలో 40 వరకూ ఇండ్ల అవసరాలు తీర్చవచ్చునని అంచనా.

## సవాళ్లూ లేకపోలేదు...

పెరోవినై?కట్ సోలార్ సెల్స్‌తో ఎన్‌టీయూ శాస్త్రవేత్తలు సరికొత్త అద్భుతాన్ని సృష్టించినప్పటికీ వీటిని విస్తృత స్థాయిలో వాడే విషయంలో కొన్ని సవాళ్లు మిగిలే ఉన్నాయి. ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఇవి ఎంతకాలం మన్నుతాయి అన్నది. సిలికాన్ సోలార్ సెల్స్ సగటు ఆయుష్షు సుమారు 25 ఏళ్లు. అయితే పెరోవినై?కట్ పదార్థానికి తడి తగిలితే సరిగ్గా పనిచేయవు. ఆక్సిజన్, వేడి, అతినీలలోహిత కిరణాలను తట్టుకోవడం కష్టం. అందువల్ల వీటి దీర్ఘకాలిక మన్నికపై కొన్ని సందేహాలు ఉన్నాయి. అయితే వాహనాల పైకప్పులపై వీటిని వాడుకోవడం ద్వారా బ్యాటరీలను నిత్యం ఛార్జ్ చేసుకుంటూ ఉండవచ్చు. అలాగే స్మార్ట్ గ్లాసెస్, తొడుక్కునే ఎలక్ట్రానిక్స్ వంటివి పదే పదే ఛార్జ్ చేసుకునే అవసరం తప్పుతుంది. ప్రస్తుతం ఈ సోలార్ సెల్స్‌పై ఎన్‌టీయూ పేటెంట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. భారీ స్థాయిలో ఉత్పత్తి చేసేందుకు కంపెనీలతో చర్చలూ జరుపుతోంది. అన్నీ సవ్యంగా జరిగితే కొన్నేళ్లలోనే ఇవి మన ఇంటి కిటికీలపైకి చేరవచ్చు.

## పెరుగుతున్న ప్రాధాన్యం...

2009లో జపనీస్ శాస్త్రవేత్త సుటోము మియాసాకా పెరోవిస్కైట్‌ను సోలార్ సెల్స్ తయారీకి వాడవచ్చునని గుర్తించారు. అప్పటి నుంచి దీని ప్రాధాన్యం ఏటికేడాదీ పెరుగుతూ వస్తోంది. 2012 -- 13 కల్లా పెరోవినై?కట్ సోలార్ సెల్స్ సామర్థ్యం పది శాతానికి చేరింది. 2015 నాటికి 20 శాతం సామర్థ్యంతో సిలికాన్‌తో సరి సమానమైంది. మరో ఐదేళ్లకు సిలికాన్ -- పెరోవిస్కైట్ సోలార్ సెల్స్ సామర్థ్యం 30 శాతానికి, తాజాగా టాండెమ్ పెరోవినై?కట్ -- సిలికాన్ మాడ్యూల్స్ 35 శాతానికి చేరుకుంది. అమెరికా, జర్మనీ, దక్షిణ కొరియాల్లో ఈ సోలార్ సెల్స్ పైలెట్ స్థాయి ప్రాజెక్టులు నడుపుతూండటం గమనార్హం.

# రియల్ పెద్ది షాకింగ్ జర్నీ




ఒకప్పుడు క్రికెట్ మైదానంలో ఫాస్ట్ బౌలర్‌గా తన వేగంతో అందరినీ ఆకట్టుకున్నాడు. కానీ ఒక్క నిర్ణయం అతని జీవితాన్నే మార్చేసింది!. ఇప్పుడు అదే అతన్ని మరో రంగంలో.. ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసే స్థాయికి చేరుకునేలా చేసింది. తాజాగా.. అంతర్జాతీయ వేదికలో అతని ప్రదర్శన చూసినవారంతా ఒక్కసారిగా ఆశ్చర్యంలో మునిగిపోయారు. రీల్ లైఫ్‌లో పెద్ది రాంచరణ్‌లా.. రియల్ లైఫ్‌లోనూ ఈ 'పెద్ది' క్రాస్ అథ్లెటిక్స్‌తో క్రీడారంగంలో హాట్ టాపిక్‌గా మారాడు. తాజాగా.. రోమ్‌లో జరిగిన డైమండ్ లీగ్ మీట్‌లో శ్రీలంక జావెలిన్ త్రోయర్ రుమేష్ తరంగ పతిరగే(23) అద్భుత ప్రదర్శన చేశాడు. రెండో ప్రయత్నంలోనే అతను 92.62 మీటర్ల జావెలిన్ విసిరి మీట్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ త్రోతో అతను కేవలం శ్రీలంక నేషనల్ రికార్డ్ మాత్రమే కాదు.. 2026 సీజన్‌లో ప్రపంచంలోనే బెస్ట్ త్రో కూడా నమోదు చేశాడు. ఈ అద్భుత ప్రదర్శనతో రుమేష్, పురుషుల జావెలిన్‌లో 90 మీటర్ల మార్క్ దాటిన కేవలం నాలుగు ఆసియా అథ్లెట్లలో ఒకడిగా నిలిచాడు. తద్వారా భారత స్టార్ నీరజ్ చోప్రా, పాకిస్తాన్ అర్షద్ నదీమ్, చైనీస్ తైపీకి చెందిన చెంగ్ చావో-త్సున్ తర్వాత ఈ క్లబ్‌లో చేరిన నాలుగో ఆసియా క్రీడాకారుడిగా చరిత్ర సృష్టించాడు. మొత్తంగా 21 ఏళ్ల చరిత్రలో.. జావెలిన్‌లో ఇది 21వ బెస్ట్ త్రోగా నమోదైంది. ప్రపంచ రికార్డు ఇప్పటికీ చెక్ రిపబ్లిక్ దిగ్గజం జాన్ జెలెజ్నీ పేరిట ఉంది.

## రుమేష్ ప్రయాణం ఆసక్తికరం..

పెద్దిలో హీరో రాంచరణ్.. క్రికెట్ నుంచి కుస్తీ.. అక్కడి నుంచి అథ్లెటిక్‌గా ప్రయాణం చేస్తాడు. అలాగే.. ఈ రియల్ లైఫ్ పెద్ది రుమేష్ ప్రయాణం కూడా క్రికెట్ తోనే ప్రారంభమైంది. అలాగని.. బ్యాట్స్‌మన్‌గా మాత్రం కాదు ఫాస్ట్ బౌలర్‌గా!. కొలంబోకు దక్షిణంగా ఉన్న చిన్న తీర పట్టణం కలుతరాకు చెందిన ఇతగాడు.. చాలా మంది పిల్లల్లాగే క్రికెట్‌పై ఇంట్రెస్ట్ పెంచుకున్నాడు. అండర్-18 స్థాయిలో గంటకు 134 కి.మీ వేగంతో బంతులు వేసిన ప్రతిభావంతుడు అతను. కొలంబోలోని సెయింట్ పీటర్స్ కాలేజీ తరపున తన ఏకైక పోటీ మ్యాచ్‌లోనూ అతను అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శన ఇచ్చాడు. ఆ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో ఐదు వికెట్లు తీసి, బ్యాటింగ్‌లో హాఫ్ సెంచరీ సాధించాడు. అది అతని క్రికెట్ కెరీర్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లే స్థాయి ప్రదర్శనగా నిలిచింది. అయితే తర్వాతి రోజుల్లో అతనికి అవకాశాలు పెద్దగా దక్కలేదు. టీ20 లీగ్‌ల ప్రభావం.. జాతీయ జట్టుకు చేరడంలో ఉన్న కఠిన పోటీ.. పైగా రాజకీయాల కారణంగా అతను క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. ఆపై అథ్లెటిక్స్ వైపు మలుపు తీసుకున్నాడు. 2017లో జావెలిన్ త్రో ప్రారంభించిన అతను మొదటిసారి 30 మీటర్లు మాత్రమే విసిరాడు. కానీ తండ్రి మార్గదర్శకత్వంలో వేగంగా ఎదిగి కొన్ని నెలల్లోనే 60 మీటర్లకు పైగా చేరుకున్నాడు.

2024 నాటికి 85 మీటర్ల మార్క్ దాటాడు. 2025లో నీరజ్ చోప్రా క్లాసిక్‌లో కూడా పోడియం ఫినిష్ సాధించి తన స్థాయిని నిరూపించుకున్నాడు. తాజాగా రోమ్‌లో నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్ వంటి స్టార్‌లు లేకపోయినా, రుమేష్ మాత్రం తన త్రోతో అందరినీ వెనక్కి నెట్టాడు. అతని తర్వాతి ప్రయత్నాల్లో ఫౌల్స్ వచ్చినా, ఎవరూ అతని దూరానికి దగ్గర కాలేకపోయారు. క్రికెట్ నుంచి జావెలిన్‌కి మారిన ఈ యువ ఆటగాడు ఇప్పుడు ఆసియా అథ్లెటిక్స్‌లో కొత్త స్టార్‌గా ఎదుగుతున్నాడు. రుమేష్ పతిరగే త్రో కేవలం రికార్డు కాదు... అది ఒక కొత్త "ఏషియన్ డామినెన్స్" ప్రారంభం అన్నట్టుగా క్రీడా విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# కుప్పకూలిన వేల కోట్ల సామ్రాజ్యం.. తప్పెక్కడ జరిగింది?




అప్పటివరకు యాక్షన్ ఫిగర్లు అంటే ఎక్కువగా సైనికులు, ఫైర్‌ఫైటర్లు లాంటి వాస్తవిక పాత్రలే. ఆ తర్వాత కామిక్ పుస్తకాలు.. వాటి ఆధారంగా యానిమేషన్ సిరీస్‌లు.. సినిమాలు.. ఆఖరికి బొమ్మలు పిల్లల ఆటల ప్రపంచాన్ని ఆక్రమించేశాయి. అయితే 80వ దశకంలో వినోద పరిశ్రమలో ఒక విప్లవాత్మక ఆలోచన మొదలైంది. ముందుగా ఆడుకునే బొమ్మలను రూపొందించి.. వాటి చుట్టూ కథలను నిర్మించాలన్న ఆలోచన చేసింది మ్యాటెల్. అలా పుట్టుకొచ్చిన పాత్రే హీ మ్యాన్. "మాస్టర్స్ ఆఫ్ ది యూనివర్స్".. ఆరోజుల్లో అద్భుతమైన ఫాంటసీ లోకం. ఈ ప్రపంచంలో సూపర్ హీరో హీ-మ్యాన్. అతనికి ఉండే అపార శక్తి, పోరాటాలు.. పిల్లల ఊహల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నాయి. ముఖ్యంగా.. "గ్రేస్కల్ నాకు శక్తినిచ్చుగాక(బై ద పవర్ ఆఫ్ గ్రేస్‌కల్... ఐ హేవ్ ద పవర్)".. అంటూ కత్తి దూసి చెప్పే డైలాగ్ కొన్నితరాల పిల్లలకు ఒక భావోద్వేగం. అప్పటిదాకా బొమ్మల మార్కెట్‌లో ఉన్న సంప్రదాయన్ని తలకిందులు చేసింది అమెరికాకు మ్యాటెల్ సంస్థ. ముందుగా బొమ్మలను తయారు చేసి, ఆ తర్వాత వాటి చుట్టూ కథలను, పాత్రలను, యానిమేషన్ ప్రపంచాన్ని నిర్మించడం ప్రారంభించింది. అలా "మాస్టర్స్ ఆఫ్ ది యూనివర్స్" రూపొందించింది. ఇందులో ప్రిన్స్ ఆడమ్.. ఓ మంత్రం చెప్పి శక్తివంతమైన హీ-మ్యాన్ రూపం ధరిస్తాడు. రహస్యాలతో నిండిన గ్రేస్‌కల్ కోట, హీమ్యాన్ వెంటే ఉండే బ్యాటిల్ క్యాట్(పిరికి పులి కాస్త పవర్‌ఫుల్‌గా మారడం..) భయంకరమైన శత్రువు స్కలేటర్ అండ్ కోతో హీమ్యాన్, అతని మిత్రబృందం చేసే పోరాటాలు.. అన్నీ కలిసి ఒక విస్తృతమైన ఫాంటసీ రాజ్యాన్ని సజీవంగా నిలిపాయి. 1983లో ప్రారంభమైన యానిమేషన్ సిరీస్ ఈ ప్రపంచాన్ని టీవీ తెరపైకి తీసుకువచ్చి, ప్రతి ఎపిసోడ్‌ను ఒక బొమ్మల ప్రకటనలా మార్చేసింది మ్యాటెల్. వెరసి అతితక్కువ టైంలో వేల కోట్ల సామ్రాజ్యంతో సంచలనాలకు నెలవు అయ్యింది. ఒకానొక టైంలో మార్వెల్ లాంటి కొండను సైతం ఢీ కొడుతుందనే అంచనాలు నెలకొన్నాయి. కానీ ఈ విజయ యాత్ర ఎంత వేగంగా సాగిందో.. అంతే వేగంగా కుప్పకూలింది.



## కాస్ట్లీ మిస్టేక్

కామిక్ సిరీస్ సూపర్ సక్సెస్‌తో మ్యాటెల్ నేల మీదకు దిగిరాలేదు. ఎడాపెడా బొమ్మల్ని ఉత్పత్తి చేసింది. ఈ క్రమంలో.. మార్కెట్‌లో డిమాండ్‌ను సరిగా అంచనా వేయలేక తడబడింది. దీంతో దుకాణాల్లో సరుకు పేరుకుపోయి నిల్వలు అధికమయ్యాయి. అదే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్స్, జీఐ జాయ్ లాంటి పోటీ ఫ్రాంచైజీలు మరింత ఆధునిక డిజైన్లు, రూపాంతరం చెందే బొమ్మల కాన్సెప్ట్‌లతో పిల్లలను ఆకట్టుకోవడం ప్రారంభించాయి. ఈ మార్పుల మధ్య హీ-మ్యాన్ ఆకర్షణ క్రమంగా తగ్గుతూ వచ్చింది. మార్కెటింగ్ తప్పిదాల వల్ల జరిగిన పొరపాట్లు చాలవన్నట్లు.. జీతాల విషయంలోనూ మ్యాటెల్ ఎచ్చులకు పోయింది. ఎంత ఎక్కువ ప్రొడక్టులు తయారు చేస్తే అంత బోనస్‌లు అంటూ చేసిన ప్రకటన.. నిండా ముంచేసింది. ఫలితంగా.. అవసరానికి మించి బొమ్మలు మార్కెట్‌లోకి వెళ్లాయి. సరఫరా డిమాండ్‌ను మించిపోయి ధరలు పడిపోయాయి. రిటైలర్లు నమ్మకం కోల్పోయారు. టోటల్‌గా.. బ్రాండ్ వాల్యూ ఘోరంగా దెబ్బతింది, పుండు మీద కారంలా.. 1987లో వచ్చిన హీ మ్యాన్ లైవ్ యాక్షన్ చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద ఘోరంగా బోల్తా కొట్టింది. ఆపై వరుసపెట్టి సినిమాలు, సిరీస్‌లు వచ్చిన ఆకట్టుకోలేకపోయాయి. ఈ వరుస దెబ్బలతో.. కార్టూన్ సిరీస్ కూడా సరైన ముగింపు లేకుండానే అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ తరువాత జరిగిన పునరుద్ధరణ ప్రయత్నాలు కొంత ఆసక్తిని రేపినా.. పాత స్థాయి క్రేజ్ తేలేకపోయింది. ఇప్పుడు.. ఈ 2026లో కొత్త లైవ్ యాక్షన్ సినిమాతో హీ-మ్యాన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఎర్లీ రివ్యూస్ అయితే పాజిటివ్‌గానే వచ్చాయి. ఈసారి మిగిలిన ప్రశ్న ఒక్కటే.. ఈ కొత్త ప్రయత్నం నిజంగా ఆ పాత "శక్తిని"తిరిగి తీసుకురాగలదా? లేకుంటే.. నాస్టాల్జియా మీద ఆధారపడిన మరో ప్రయోగంగానే మిగిలిపోతుందా?.. వెయిట్ అండ్ సీ..

# సమంత కెరీర్ గ్రాఫ్..గ్యాప్!



ఏ మాయ చేసావే అంటూ అడుగుపెట్టిన సమంత అనతి కాలంలోనే అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. కెరీర్ ఆరంభంలో అమ్మడి ప్రయాణం ఒక ప్రభంజనంలా సాగింది. మహేష్ , పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి గోల్డెన్ లెగ్ గా పేరు తెచ్చుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ వరుస విజయాలు సాధిస్తూ సౌత్ ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికలలో ఒకరిగా సత్తా చాటారు. ఆ సమయంలో ఆమె కెరీర్ గ్రాఫ్ నిరంతరం ఎదుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు సమంత వృత్తిపరమైన వేగాన్ని ప్రభావితం చేసాయి అన్నది కాదనలేని నిజం. వివాహం తర్వాత కూడా ఆమె-రంగస్థలం-, మజిలీ, ఓ బేబీ వంటి చిత్రాలతో నటనలోని వైవిధ్యాన్ని నిరూపించు కున్నారు. కానీ వైవాహిక జీవితంలో విడిపోవడం , ఆ తర్వాతి కాలంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు ఆమెను సినిమాలకు కొంతకాలం దూరం చేశాయి. మయోసైటిస్ వ్యాధి వల్ల శారీరకంగా, మానసిక సిద్ధంగా బలపడటానికి ఆమె కావాలనే సినిమాలకు సుదీర్ఘ విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత సమంత కేవలం వెండితెరకే పరిమితం కాకుండా డిజిటల్ మాధ్యమంపై దృష్టి సారించారు. ది ఫ్యామిలీ మ్యాన్ 2 సిరీస్‌తో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న అమ్మడు అటుపై తన కెరీర్ పంథాను మార్చుకున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథా బలమున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఎంచుకోవడం మొదలుపెట్టారు. యశోద, శాకుంతలం వంటి ప్రయత్నాలు ఆ కోవలోకి చెందినవే అయినా అవి ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయాయి. గత మూడేళ్ల కాలంలో సమంత కెరీర్ గ్రాఫ్‌లో స్పష్టమైన గ్యాప్ కనిపిస్తోంది. ఆమె తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ ప్రారంభించి 'మా ఇంటి బంగారం' వంటి సినిమా ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. ప్రస్తుతం సమంత ఎంపిక చేసిన ప్రాజెక్టులకే మొగ్గు చూపుతున్నారు. సమంత తన వ్యక్తిగత జీవితానికి , వృత్తికి మధ్య సమతుల్యత సాధించే క్రమంలోనే ఈ స్థాయిలో గ్యాప్ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. రాజ్ నిడిమోరుతో వివాహం తర్వాత ఆమె వ్యక్తిగత జీవితం మళ్లీ స్థిరపడినట్లు కనిపిస్తున్నా? సినీ కెరీర్ విషయంలో మాత్రం ఆమె ఇంకా పాత వైభవం కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేసే స్థాయి నుండి ఇప్పుడు ఒక్క సినిమా విడుదల కోసం అభిమానులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సమంత సెకండ్ ఇన్నింగ్స్‌లో క్వాంటిటీ కంటే క్వాలిటీ కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె నిర్ణయాలు చెబుతున్నాయి. సామా ఆరంభంలో కమర్షియల్ స్టార్‌గా వెలిగిపోయారు. కానీ నేడు ఒక పరిణతి చెందిన నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ గ్యాప్ తర్వాత ఆమె చేసే సినిమాలు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడతాయా ? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఆమె తీసుకోబోయే నిర్ణయాలే భవిష్యత్తులో ఆమె స్థానాన్ని డిసైడ్ చేస్తాయన్నది కాదనలేని నిజం.

# నెట్‌ఫ్లిక్స్‌తో నిఖిల్ 'స్వయంభు' డీల్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్!



టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కార్తికేయ 2 తో పాన్ ఇండియా హీరోగా మారిపోయారు. ఇప్పుడు 'స్వయంభు' అనే భారీ పీరియాడిక్ డ్రామాతో మన ముందుకు వస్తున్నాడు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ విషయంలో నెట్‌ఫ్లిక్స్ ఒక మైండ్ బ్లోయింగ్ ఆఫర్ ఇచ్చింది. థియేటర్ కలెక్షన్లను బట్టి ఓటీటీ రేటును నిర్ణయించే ఈ సరికొత్త ఒప్పందం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ డీల్ వల్ల నిర్మాతలకు లాభమా లేక నష్టమా? అసలు ఈ కొత్త ట్రెండ్ వెనుక ఉన్న మర్మమేంటో ఇప్పుడు చూద్దాం. బాక్సాఫీస్ వసూళ్లే ఓటీటీ ధర:





నిఖిల్ హీరోగా భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తున్న 'స్వయంభు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. సాధారణంగా ఒక సినిమా రిలీజ్‌కు ముందే ఓటీటీ హక్కులు భారీ ధరలకు అమ్ముడవుతుంటాయి. కానీ, ఈ సినిమా కోసం నెట్‌ఫ్లిక్స్ ఒక వినూత్నమైన ఆఫర్‌ను నిర్మాతలకు ఇచ్చిందట. ఇక ఈ చిత్రం థియేటర్లలో ఎంత 'నెట్ కలెక్షన్' సాధిస్తుందో, అందులో సరిగ్గా 50 శాతం మొత్తాన్ని డిజిటల్ రైట్స్ కింద చెల్లిస్తారట. అంటే బాక్సాఫీస్ వద్ద సినిమా ఎంత పెద్ద హిట్ అయితే, ఓటీటీ సంస్థ నుండి అంత ఎక్కువ సొమ్ము నిర్మాతలకు అందుతుందన్నమాట ఓటీటీల రూటు మార్చిన నష్టాలు: గతంలో హీరో క్రేజ్‌ను బట్టి కళ్లు మూసుకుని కోట్ల రూపాయలు కుమ్మరించిన ఓటీటీ సంస్థలు, ఇప్పుడు రూటు మార్చాయి. భారీ రేట్లకు కొన్న సినిమాలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఆశించిన స్థాయిలో వ్యూస్‌ను రాబట్టలేకపోవడంతో ఓటీటీ దిగ్గజాలు నష్టాల్లో కూరుకుపోయాయి. అందుకే ఇప్పుడు 'పర్ఫార్మెన్స్ క్లాజ్' అనే పద్ధతిని తీసుకొచ్చాయి. ఇక థియేటర్లలో ఏ సినిమాకైతే జనం బ్రహ్మరథం పడతారో, అదే సినిమాకు ఓటీటీలోనూ మంచి ఆదరణ ఉంటుందని నెట్‌ఫ్లిక్స్ గట్టిగా నమ్ముతోంది. అందుకే ఈ 'సగం కలెక్షన్ల' ఆఫర్ తెరపైకి వచ్చింది. చాత్రీంశీ =ముఃం - నిజమే అయితే అది ప్రభంజనమే! టాలీవుడ్‌లో కొత్త మార్పుకు శ్రీకారం: ఈ సరికొత్త ఒప్పందం టాలీవుడ్‌లో ఒక కొత్త ట్రెండ్‌కు దారితీసేలా కనిపిస్తోంది. ఇది నిర్మాతలకు ఒక రకమైన రిస్క్ అయినప్పటికీ, సినిమా కంటెంట్‌పై గట్టి నమ్మకం ఉంటే మాత్రం జాక్‌పాట్ కొట్టినట్లే. ఒకవేళ బాక్సాఫీస్ వద్ద సినిమా 100 కోట్లు వసూలు చేస్తే, ఓటీటీ నుండి అదనంగా మరో 50 కోట్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక ఈ మోడల్ సక్సెస్ అయితే భవిష్యత్తులో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి సినిమాకు 'థియేట్రికల్ హిట్' అనేది ఓటీటీ బిజినెస్‌ను శాసించే ప్రధాన అంశంగా మారుతుంది.

'స్వయంభు' పై పెరుగుతున్న అంచనాలు: సంయుక్త మీనన్, నభా నటేష్ వంటి ముద్దుగుమ్మలు నటిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే చిత్ర యూనిట్ రిలీజ్ డేట్‌ను ప్రకటించే అవకాశం ఉంది. కంటెంట్ బాగుంటే ఆడియన్స్ ఎలాగూ ఆదరిస్తారు, తద్వారా ఓటీటీ రేటు కూడా పెరుగుతుందనే ధీమాతో చిత్ర యూనిట్ ఉన్నట్లు తెలుస్తోంది. మరి నిఖిల్ తన 'స్వయంభు'తో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో, నెట్‌ఫ్లిక్స్‌ను ఎంత మేరకు లాభాల్లోకి నెడతాడో వేచి చూడాలి. ఇక మొత్తానికి ఈ డీల్ మాత్రం ఇండస్ట్రీలో ఒక పెద్ద సెన్సేషన్!



# రాకా: బన్నీ ప్లానే వేరు.. అప్పుడే ట్రెండ్ సెట్టర్ గా..





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి తన లుక్ తోనే సంచలనం సృష్టిస్తున్నారు. పుష్ప 2 వంటి భారీ విజయానంతరం ఆయన నుంచి వస్తున్న కొత్త ప్రాజెక్ట్ రాకా ఇప్పటికే హాట్ టాపిక్ గా మారింది. టైటిల్ పోస్టర్ విడుదలతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. రాకా ఫస్ట్ లుక్ ను సాధారణంగా విడుదల చేయకుండా, ప్రత్యేకంగా ప్లాన్ చేయడం విశేషం. పోస్టర్ లో డార్క్ అండ్ ఇంటెన్స్ కలర్ టోన్‌తో మేకర్స్ కొత్త ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. హీరో లుక్ ను పూర్తిగా రివీల్ చేయకపోయినా, బ్యాక్ డ్రాప్ లో కనిపించే ఎలిమెంట్స్.. సినిమా భారీ యాక్షన్ డ్రామాగా ఉండబోతుందని క్లారిటీ ఇస్తున్నాయి. రాకా అనే టైటిల్ కూడా మాస్ ఫీల్ ను కలిగిస్తూ, సినిమాలో ఉన్న రగ్డ్ ఎమోషన్ ను హైలైట్ చేస్తోంది. ఇక ప్రాజెక్ట్ లో అత్యంత చర్చనీయాంశంగా మారింది అల్లు అర్జున్ లుక్. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. సినిమాలో ఆయన సగం మనిషి సగం తోడేలు తరహా గెటప్ లో కనిపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇది కేవలం మేకోవర్ మాత్రమే కాకుండా, కథలో కీలకమైన అంశంగా ఉండబోతుందని టాక్. ఆ కాన్సెప్ట్ ద్వారా దర్శకుడు అట్లీ కుమార్ మరోసారి కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఆ లుక్ కోసం అల్లు అర్జున్ పడుతున్న కష్టం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. రోజూ 3 నుంచి 4 గంటల పాటు మేకప్, స్టైలింగ్, డిటైలింగ్ కోసం సమయం కేటాయిస్తున్నారని సమాచారం. ఒక భారీ హిట్ తర్వాత సాధారణంగా నటులు కంఫర్ట్ జోన్ లోకి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, అల్లు అర్జున్ మాత్రం తనను తాను కొత్తగా మలుచుకునే ప్రయత్నం చేస్తుండటం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇదే కారణంగా రాకాపై ఎక్స్పెక్టేషన్స్ మరింత పెరుగుతున్నాయి. ప్రతి సినిమాతో కొత్తగా కనిపించాలనే ఆయన ప్రయత్నం క్లియర్ గా కనిపిస్తోంది. ఇప్పటికే బన్నీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా టీమిండియా క్రికెటర్ హార్దిక్ పాండ్య.. సినిమాలోని సిగ్నేచర్ హ్యాండ్ జెస్చర్ ను రీక్రియేట్ చేయడం మరింత హైలైట్ గా మారింది. దీంతో ఫ్యాన్స్‌లో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇక నిర్మాణ పరంగా కూడా రాకా భారీ ప్రాజెక్ట్ గా రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్.. దాదాపు రూ.800 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఆ సినిమా, భారతీయ సినీ చరిత్రలో అత్యంత కాస్ట్లీ చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.. మొత్తానికి, టైటిల్ పోస్టర్ తోనే భారీ బజ్ సృష్టించిన రాకా, విడుదలకు ముందే ట్రెండ్ సెట్టర్ గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. బన్నీ కొత్త లుక్, అట్లీ డైరెక్షన్, భారీ బడ్జెట్ అన్నీ కలిసి సినిమాను మోస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గా మార్చుతున్నాయి.



# స్టన్నింగ్ లుక్‌లో మెరిసిన నోరా ఫతేహి





బాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ నోరా ఫతేహి తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తోనే కాకుండా, బోల్డ్ అండ్ గ్లామరస్ ఫ్యాషన్ సెన్స్‌తో కూడా నోరా ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటుంది. ఈసారి బ్లాక్ కలర్ షార్ట్ డ్రెస్సులో ఆమె ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఫిదా చేస్తున్నాయి. అందానికే అందం అనేంతగా ఆమె ఈ ఫొటోల్లో మెరిసిపోతోంది. నోరా ఫతేహి తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే, ఆమె అందం మునుపటి కంటే రెట్టింపు అయినట్లు అనిపిస్తోంది. బ్లాక్ కలర్ డారెన్ షార్ట్ డ్రెస్సులో ఆమె అత్యంత ఆకర్షణీయంగా కనిపించింది. ఆ డ్రెస్సుపై ఉన్న స్టైలిష్ జాకెట్, దానికి తగ్గట్టుగా వేసుకున్న చైన్ నెక్లెస్ ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేశాయి. కుర్చీపై కూర్చుని ఆమె ఇచ్చిన బోల్డ్ అండ్ గ్లామరస్ పోజులు కుర్రకారును కట్టిపడేస్తున్నాయి. ఈ ఫోటోషూట్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది. నోరా ఫతేహి అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఆమె అదిరే డ్యాన్స్ మూవ్స్. కానీ, కేవలం డ్యాన్స్ మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ ఆమె తనదైన ముద్ర వేసింది. తరచుగా ట్రెండీ అవుట్‌ఫిట్స్, టైట్ ఫిట్టింగ్ దుస్తులలో, ముఖ్యంగా బోల్డ్ బ్లాక్ డ్రెస్సులలో ఫోటోలను పంచుకుంటూ వైరల్ అవుతుంటారు. ఇక ఆమె ఫ్యాషన్ సెన్స్ ఎప్పుడూ కొత్తగా, స్టైలిష్‌గా ఉంటుంది. అందుకే ఫ్యాషన్ ప్రియులు కూడా ఆమెను ఫాలో అవుతుంటారు. నోరా ఫతేహి తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. 'బాహుబలి' చిత్రంలోని 'మనోహరి' పాటతో ఆమె తెలుగులో భారీ పాపులారిటీ సంపాదించుకున్నారు. ఆ పాటలో ఆమె చూపిన అందచందాలు, డ్యాన్స్ మూవ్స్ ఇప్పటికీ ప్రేక్షకుల మనస్సుల్లో నిలిచిపోయాయి. అలాగే 'టెంపర్' వంటి చిత్రాలలో కూడా ఐటెం సాంగ్స్‌తో అలరించారు. ఇక తెలుగులో ఆమెకు ఉన్న క్రేజ్ కారణంగా, ఆమె పెట్టే ప్రతి పోస్ట్ కూడా ఇక్కడా వైరల్ అవుతూ ఉంటుంది. నోరా పర్ఫెక్ట్ ఫిగర్ మరియు మెరిసే చర్మం ఎప్పుడూ చర్చనీయాంశమవుతుంటాయి. దీని వెనుక ఆమె చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. సమాచారం ప్రకారం, నోరా తన చర్మ సంరక్షణలో మొరాకన్ ఉత్పత్తులను, ముఖ్యంగా '×ఓఅశ్రీ' బ్రాండ్ ను ఇష్టపడతారు. అలాగే, స్కిన్ టైటనింగ్ కోసం లేజర్ పరికరాలను కూడా ఉపయోగిస్తారని అంటుంటారు. ఇక ఆమె ఫిట్‌నెస్ ఫ్రీక్ అని, రోజూ కఠినమైన వ్యాయామాలు చేస్తారని తెలుస్తోంది. ఈ క్రమశిక్షణే ఆమెను ఇంత గ్లామరస్‌గా ఉంచుతోంది. మొత్తానికి, నోరా ఫతేహి తాజా ఫోటోషూట్‌తో మరోసారి తన గ్లామర్ పవర్ చూపించారు. డ్యాన్స్, ఫ్యాషన్ రెండింటిలోనూ అదరగొడుతూ, ఆమె కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. ఆమె రాబోయే ప్రాజెక్టుల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# ఒకే సినిమాతో యూనివర్స్ బిల్డ్.. మిరాయ్2 పై భారీ ప్లాన్!



టాలీవుడ్‌లో రీసెంట్ గా వచ్చిన పాన్ ఇండియా హిట్స్‌లో మిరాయ్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన ఈ సినిమా, ఇప్పుడు అవార్డ్స్ సర్క్యూట్‌లో కూడా అదే జోరు కొనసాగిస్తూ వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా గద్దర్ తెలంగాణ అవార్డ్స్, ×చీజూ అవార్డ్స్2026లో సాధించిన విజయాలు, ఈ సినిమాకు ఉన్న టెక్నికల్ స్ట్రెంగ్త్‌ను మరోసారి రుజువు చేశాయి. గ్రాండ్ విజువల్స్, హై ఎండ్ ఎఫీశ, కచ్చితమైన ఎగ్జిక్యూషన్ ఇవన్నీ కలిపి ఈ సినిమాను కేవలం కమర్షియల్ హిట్‌గా కాకుండా క్రిటికల్‌గా కూడా నిలబెట్టాయి. ఈ సక్సెస్ కు మెయిన్ రీజన్ డైరెక్టర్ కార్తిక్ ఘట్టమనేని విజన్. విజువల్ నెరేషన్‌లో కొత్తదనం తీసుకురావడం, కథను గ్రాండ్ స్కేల్‌లో ప్రెజెంట్ చేయడం ద్వారా ఆయన టెక్నికల్ బ్రిలియన్స్‌ను చూపించారు. సినిమాటోగ్రఫీ నుండి వీఎఫ్ఎక్స్ వరకు ప్రతి అంశంలో ఉన్న క్వాలిటీ, మిరాయ్‌ను టెక్నికల్‌గా స్టాండౌట్ ఫిల్మ్‌గా మార్చింది. అదే సమయంలో, రూటెడ్ స్టోరీ టెల్లింగ్‌తో కమర్షియల్ ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేయడం ఈ సినిమాను విస్తృత ఆడియెన్స్‌కు చేరువ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో మిరాయ్ సాధించిన సక్సెస్ కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలుగు మాత్రమే కాకుండా ఇతర భాషల్లో విడుదలైన డబ్బింగ్ వెర్షన్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడం, ఈ సినిమాకు ఉన్న యూనివర్సల్ అప్పీల్‌ను చూపిస్తోంది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో పెరుగుతున్న టాలీవుడ్ సినిమాల ప్రభావంలో మిరాయ్ కూడా కీలక పాత్ర పోషించింది. ఈ క్రమంలో హీరో తేజ సజ్జ బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంటున్నారు. యంగ్ హీరోగా పాన్ ఇండియా బ్రాండ్‌ను నిర్మించుకుంటూ, నార్త్ మార్కెట్‌లో కూడా స్ట్రాంగ్ ప్రెజెన్స్ సాధించడం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారింది. ఇండస్ట్రీ ట్రెండ్ పరంగా చూస్తే, మిరాయ్ విజయం సౌత్ డామినేషన్ నెరేటివ్ ను మరింత బలపరుస్తోంది. క్వాలిటీ కంటెంట్, హై ప్రొడక్షన్ వాల్యూస్ ఉంటే భాషా అడ్డంకులు ఉండవన్న విషయాన్ని ఈ సినిమా మరోసారి నిరూపించింది. అంతేకాకుండా, మల్టీ లాంగ్వేజ్ రిలీజ్ ద్వారా ఇండియన్ సినిమాలు గ్లోబల్ మార్కెట్ వైపు వేగంగా అడుగులు వేస్తున్న దిశలో కూడా మిరాయ్ ఒక ఉదాహరణగా నిలిచింది.

ఈ అన్ని విజయాల మధ్య ఇప్పుడు ప్రధానంగా దృష్టి ఆకర్షిస్తున్నది ఫ్రాంచైజ్ బిల్డింగ్. మిరాయ్ ను కేవలం ఒక సినిమాగా కాకుండా, లాంగ్ టర్మ్ ఫ్రాంచైజ్‌గా డెవలప్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు ఇండస్ట్రీలో బలమైన టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మిరాయ్ పార్ట్2 ప్రీ ప్రొడక్షన్ దశలో ఉండగా, సీక్వెల్‌ను మరింత గ్రాండ్‌గా, విస్తృతమైన యూనివర్స్‌తో తీసుకురావాలనే ఆలోచనలో టీమ్ ఉందని సమాచారం. కథా పరంగా, విజువల్ స్కేల్ పరంగా, అలాగే క్యారెక్టర్ ఎక్స్‌పాన్షన్ పరంగా కూడా మిరాయ్2 మరింత యాంబిషియస్ గా ఉండబోతోందని అంచనాలు పెరుగుతున్నాయి. దీంతో ఇప్పుడందరి దృష్టి మిరాయ్2 పై ఉండగా, ఈ ఫ్రాంచైజ్ ఎంత దూరం వెళ్తుందో అనేది ఆసక్తికరంగా మారింది.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.